# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

శుక్రవారం, 13 సెప్టెంబర్, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## డీసీపీ ఫిర్యాదు.. భారాస ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై కేసు

**హైదరాబాద్:** భారాస ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేశారు. విధులకు ఆటంకం కలిగించడంతో పాటు అంతుచూస్తానని బెదిరించారంటూ సైబరాబాద్ అదనపు డీసీపీ రవిచందన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కౌశిక్‌రెడ్డిపై 132, 351 (3) బీఎన్ఎస్ చట్టం ప్రకారం పోలీసులు కేసు నమోదు చేశారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మన్ అరెకపూడి గాంధీ, కౌశిక్‌రెడ్డి మధ్య గురువారం మాటల యుద్ధం కొనసాగిన విషయం తెలిసిందే. కౌశిక్‌రెడ్డి ఇంటికి గాంధీ వెళ్లడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. అనంతరం మాజీ మంత్రి హరీశ్‌రావు, కౌశిక్‌రెడ్డి, ఇతర భారాస నేతలు ఎమ్మెల్యే గాంధీపై ఫిర్యాదు చేసేందుకు సైబరాబాద్ సీపీ కార్యాలయానికి వెళ్లిన సమయంలో తీవ్రమైన తోపులాట జరిగింది. భారాస నేతలను పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఆ క్రమంలో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అదనపు డీసీపీ రవిచందన్‌తో వాగ్వాదానికి దిగారు.

# ఏచూరి అస్తమయం



### అనారోగ్యంతో తుదిశ్వాస విడిచిన కమ్యూనిస్టు యోధుడు

### సీపీఎం ప్రధాన కార్యదర్శిగా విశేష సేవలు

### జాతీయ స్థాయిలో పార్టీకి నేతృత్వం వహించిన రెండో తెలుగు వ్యక్తి

### నేడు పార్టీ ప్రధాన కార్యాలయానికి భౌతిక కాయం

### సీతారాం ఏచూరి పార్థివదేహాన్ని ఎయిమ్స్‌కి అప్పగించనున్న కుటుంబం

వర్తమాన రాజకీయాల్లో ధ్రువతారగా పేరొందిన సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి (72) ఇకలేరు. న్యుమోనియా తరహా ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ సమస్యతో గత నెల 19న దిల్లీలోని ఎయిమ్స్‌లో చేరిన ఆయన చికిత్స పొందుతూ గురువారం మధ్యాహ్నం 3.03 గంటలకు తుదిశ్వాస విడిచారు. వైద్య విద్యార్థులకు బోధన, పరిశోధన అవసరాల కోసం ఆయన పార్థివ దేహాన్ని ఎయిమ్స్‌కి దానం చేయాలని కుటుంబసభ్యులు నిర్ణయించారు. దశాబ్దాలపాటు కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాల వ్యాప్తికి అలుపెరుగని పోరు సాగించి, సామాన్యుడి జీవితాల్లో వెలుగులు నింపడానికి కృషిచేసిన ఆయన మృతితో అరుణజ్యోతి ఆరిపోయినట్లయింది. పుచ్చలపల్లి సుందరయ్య తర్వాత సీపీఎంకు నేతృత్వం వహించిన రెండో తెలుగువారిగా పేరుపొందిన ఆయన ఆ పదవిలో ఉండగానే కన్నుమూసిన తొలి నాయకుడిగా మిగిలారు. వైద్యులు ఏచూరికి ఆక్సిజన్ సపోర్ట్‌తో చికిత్స అందిస్తూ వచ్చినా ఫలితం లేకుండాపోయింది. గత మూడురోజులుగా ఆయన ఆరోగ్య స్థితిగతులు సన్నగిల్లుతూ వచ్చాయి. శ్వాసనాళ ఇన్‌ఫెక్షన్‌తో తీవ్ర ఇబ్బంది పడుతున్నట్లు మంగళవారం ప్రకటించిన పార్టీ బుధవారం మాత్రం.. ఆయన ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు పేర్కొంది. 24 గంటల్లోనే పరిస్థితి మారిపోయింది. మూడుసార్లు ఆయన పార్టీ సారథ్య బాధ్యతలు నిర్వర్తించారు. 2005-17 మధ్య 12 ఏళ్లపాటు రాజ్యసభ సభ్యుడిగా సేవలందించారు. శనివారం ఆయన పార్థివదేహాన్ని ఇక్కడి గోల్‌మార్కెట్‌లోని సీపీఎం ప్రధాన కార్యాలయం 'ఏకే గోపాలన్ భవన్'కు తరలించి ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 వరకు పార్టీ శ్రేణులు, అభిమానుల సందర్శనార్థం ఉంచుతారు. ఏచూరికి భార్య, కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. వీరిలో పెద్ద కుమారుడైన ఆశీష్ ఏచూరి 2021లో కరోనాతో చనిపోయారు. వార్తా పోర్టల్ 'ది వైర్'కు సంపాదకురాలిగా ఏచూరి భార్య సీమా ఛిశ్తీ ఉన్నారు. కుమార్తె అఖిల ఏచూరి.. స్కాట్లాండ్‌లో అధ్యాపకురాలు. సీతారాంకు తొలుత ఇంద్రాణి మజుందార్‌తో వివాహమైంది.

#### సంకీర్ణాలకు తలలో నాలుక

పశ్చిమబెంగాల్ మాజీ సీఎం బుద్ధదేవ్ భట్టాచార్జీకి నివాళులర్పిస్తూ ఆగస్టు 22న ఏచూరి చివరిసారిగా వీడియో సందేశం వెలువరించారు. సమావేశానికి హాజరుకాలేని పరిస్థితుల్లో వీడియో కాన్ఫరెన్సు ద్వారా పాల్గొనడం తన దురదృష్టమంటూ ఆవేదన వ్యక్తంచేశారు. చెన్నైలో తెలుగుమాట్లాడే కుటుంబంలో జన్మించిన ఏచూరి.. 1974లో జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం విద్యార్థి సంఘం నేతగా 'భారత విద్యార్థి సమాఖ్య' (ఎస్ఎఫ్ఐ)లో ప్రస్థానాన్ని ప్రారంభించారు. చకచకా ఎదుగుతూ 1984లో సీపీఎం సెంట్రల్ కమిటీలో సభ్యుడయ్యారు. 1992లో పొలిట్‌బ్యూరోకు ఎన్నికయ్యారు. 2015 ఏప్రిల్ 19 నుంచి పార్టీ అత్యున్నత బాధ్యతలు చేపట్టి విశేష సేవలందించారు. కాంగ్రెస్‌తో పొత్తు వద్దని 2018లో సీపీఎం కేంద్ర కమిటీ తిరస్కరించినప్పుడు తన పదవికి రాజీనామా చేసేందుకు ఏచూరి సిద్ధపడ్డారు. 2024 ఎన్నికల కోసం విపక్ష ఇండియా కూటమి కూర్పులో ఏచూరి కీలకపాత్ర పోషించారు. అంతకుముందు కూడా నేషనల్ ఫ్రంట్, యునైటెడ్ ఫ్రంట్, యూపీఏ సంకీర్ణ ప్రభుత్వాల్లో సవాళ్లను పరిష్కరించడంలో ముఖ్య భూమిక ఆయనదే. సన్నిహితులంతా ఆయన్ని సీతా అని పిలుస్తారు. 'విద్యార్థి నాయకుడిగా ఉన్నప్పటి నుంచీ ఏచూరితో నాకు పరిచయం ఉంది. ఆ తర్వాత యునైటెడ్ ఫ్రంట్, యూపీఏ-1 ఏర్పాటులో కీలక పాత్ర పోషించాం' అంటూ ఏచూరికి సీపీఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా నివాళులర్పించారు. ఏచూరి మరణం పట్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్ర నేతలు సోనియా, రాహుల్ గాంధీ సంతాపం తెలిపారు. ఏచూరి సతీమణి సీమాకు ఖర్గే సంతాప లేఖ పంపారు. లౌకిక వాదానికి శక్తిమంతమైన ఛాంపియన్ ఏచూరి అని సోనియా నివాళులర్పించారు. 'ఆయన నాకు ఒక స్నేహితుడు. లోతైన అవగాహనతో భారతదేశ ఆలోచనలకు రక్షకుడు. ఆయనతో జరిపే సుదీర్ఘ చర్చలను కోల్పోయాను' అని రాహుల్ పేర్కొన్నారు.

#### రాహుల్‌కూ మార్గదర్శకుడు!

లోక్‌సభ విపక్షనేత రాహుల్‌గాంధీకి రాజకీయంగా ఒక మార్గదర్శకునిగా ఏచూరిని చెబుతారు. తన వాగ్ధాటితో అందరినీ ఆకట్టుకుంటూ వచ్చిన ఏచూరి.. దివంగత కమ్యూనిస్టు నేత హరికిషన్‌సింగ్ సూర్జీత్ శిష్యునిగా రాటుదేలారు. పాత హిందీ సినిమాలన్నా, పుస్తకాలన్నా, రాజకీయ సంభాషణలన్నా ఆయనకు చాలా ఇష్టం. అయిష్టంగానే పార్లమెంటుకు తాను వచ్చానని, మరోసారి రాజ్యసభ పదవి చేపట్టలేనని తన పదవీకాలం ముగింపు సమయంలో ప్రసంగిస్తూ ఆయన చెప్పారు. రైతుల కష్టాలు, కార్మికుల ఇబ్బందులు, ప్రభుత్వ ఆర్థిక విధానాలు, విదేశాంగ విధానంపై పార్టీ తరపున బలమైన వాణిని అనేకసార్లు వినిపించారు. హిందీ, తెలుగు, తమిళం, బెంగాలీ, మలయాళం భాషల్లో ప్రావీణ్యుడాయన. హిందూ పురాణాలపై మంచి పట్టుంది.

#### మూడుసార్లు పార్టీ సారథ్యం

2015 ఏప్రిల్ 19న విశాఖలో జరిగిన పార్టీ సమావేశంలో ప్రకాశ్ కారాట్ స్థానంలో సీతారాం ఏచూరి జాతీయ ప్రధాన కార్యదర్శి అయ్యారు. 2018, 2022ల్లోనూ ఆ పదవికి తిరిగి ఎన్నికయ్యారు.

#### వామపక్షానికి వెలుగురేఖ: మోదీ

దిల్లీ: ఏచూరి సీతారాం కన్నుమూతపై జాతీయ, అంతర్జాతీయ స్థాయి నాయకులు సంతాపం వ్యక్తంచేశారు. సిద్ధాంతానికి కట్టుబడిన ఏచూరి అన్ని పార్టీల నుంచి స్నేహితుల్ని పొందగలిగారని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు. వామపక్షానికి వెలుగురేఖలా భాసిల్లిన ఆయన.. అన్ని పార్టీలతో అనుసంధానమయ్యేవారని ప్రధాని మోదీ కొనియాడారు.

#### అగ్ర శ్రేణి నాయకుడు: సీపీఎం

'ఏచూరి సీపీఎం అగ్ర శ్రేణి నాయకుడు. వామపక్ష ఉద్యమాలను బలోపేతం చేసిన ఉత్తమ నేత. దేశంలో లౌకిక ప్రతిపక్ష పార్టీలను ఏకతాటిపైకి తెచ్చి ఇండియా కూటమిగా ఏర్పడటానికి తన శక్తి సామర్థ్యాలను ధారపోసిన నాయకుడు. చిత్తశుద్ధి, నిబద్ధతలతో అన్నివర్గాల నుంచి గౌరవం పొందిన దార్శనికుడు. మా ప్రియమైన నాయకుడికి సంతాపం ప్రకటిస్తూ అరుణ పతాకాన్ని అవనతం చేస్తున్నాం' అని సీపీఎం పొలిట్‌బ్యూరో ప్రకటించింది.

# ఫిరాయింపులపై స్పీకర్ రాజ్యాంగబద్ధంగానే వ్యవహరిస్తారు

- అన్ని రాష్ట్రాల్లో జరిగినట్లే ఇక్కడా జరుగుతుంది
- మా ప్రభుత్వానికొచ్చిన ధోకా ఏమీలేదు
- కేసీఆర్ లక్కీ నంబర్ నా దగ్గరుంది
- పీఏసీ అధ్యక్షుడిగా అరెకపూడి గాంధీ ఓటింగ్ ద్వారా ఎన్నికయ్యారు
- మేం భారాసతో అప్రజాస్వామికంగా వ్యవహరించడంలేదు
- కేంద్ర బృందం నివేదిక ఇచ్చాకే వరద నష్టంపై హోంమంత్రిని కలుస్తా
- పార్టీలో నిర్ణయం తర్వాతే మంత్రివర్గ విస్తరణ
- విలేకరులతో ఇష్టాగోష్ఠిలో సీఎం రేవంత్



"ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల విషయంలో స్పీకర్ రాజ్యాంగబద్ధం గానే నిర్ణయం తీసుకుంటారు. అన్ని రాష్ట్రాల్లో జరిగినట్లే తెలంగాణలోనూ జరుగుతుంది. మా ప్రభుత్వం మొదలైనప్పటి నుంచి పడగొడతామని భారాస, భాజపాలే పదే పదే చెప్పాయి. కానీ, కేసీఆర్ లక్కీనంబరు మా దగ్గరు న్నందున ప్రభుత్వానికేమీ ధోకా లేదు" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మంత్రివర్గ విస్తరణ, పీసీసీ కూర్పుపై పార్టీ పెద్దలతో చర్చించ డానికి దిల్లీకొచ్చిన ఆయన ఇక్కడ గురువారం తన అధికార నివాసంలో విలేకరులతో వివిధ అంశాలపై ఇష్టాగోష్ఠిగా మాట్లా డారు. అంతకు ముందు పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో సమావేశ మయ్యారు. తర్వాత తన నివాసంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, పార్టీ వ్యూహకర్త సునీల్ కనుగోలుతో కలిసి మధ్యాహ్న భోజన సమయంలో మంత్రివర్గ విస్తరణ, పీసీసీ కూర్పుపై సమాచా లోచనలు జరిపారు. పార్టీ నిర్ణయం తీసుకున్న తర్వాతే తాను విస్తరణపై ముందుకెళ్తానని చెప్పారు. పీసీసీ అధ్యక్షుడు ఇప్పుడే నియమితు లయ్యారని, ఆయన్ను కొంత కుదురు కోనివ్వండని చెప్పడం ద్వారా విస్తర ణకు మరికొంత సమయం పట్టే అవకాశముందన్న సంకేతం ఇచ్చారు. హైదరాబాద్‌లో పాత్రికేయుల గృహ నిర్మాణ సంఘానికి భూమి అప్పగించి నందుకు దిల్లీలోని పాత్రికేయులు ఆయనకు శాలువాకప్పి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడిన విషయాలు ఆయన మాటల్లోనే...

#### భారాస మైండ్‌గేమ్‌లో భాగమే

ఉప ఎన్నికలొస్తాయని భారాస మైండ్‌గేమ్ ఆడేందుకు ప్రయత్నిస్తోంది. ఎమ్మెల్యేల ఫిరాయింపులపై స్పీకర్లు రాజ్యాంగ బద్ధంగా నడుచుకుంటారు. అన్ని రాష్ట్రాల్లో జరిగినట్లే ఇక్కడా జరుగుతుంది. కేసీఆర్ కోసం కొత్త రాజ్యాంగమేమీ ఉండదు. పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితేనే అనర్హతవేటు వేయొచ్చంటే మా 65 మంది ఎమ్మెల్యేలు ఎప్పటికీ మా దగ్గరే ఉంటారు. అప్పుడు ప్రభుత్వానికి వచ్చే ముప్పేమీ ఉండదు. మా ప్రభుత్వాన్ని పడగొడతామని భాజపా, భారాసలు ప్రకటించిన తర్వాతే ఈ చర్చ(ఫిరాయింపులు) మొదలైంది. భారాస వాళ్లు ఎన్ని ఉప ఎన్నికలు తెస్తారన్న దానిపై నేను మాట్లాడటంలేదు. ఎవరైనా అటూఇటూ చూస్తే అనర్హత వేటుపడాలంటే ప్రభుత్వానికి వచ్చిన ధోకా ఏమీ ఉండదు కదా. ప్రభుత్వానికి ధోకానే లేనప్పుడు ఇలాంటి పంచాయతీలు అప్రస్తుతం. భారాస, భాజపాల నాయకులు కోర్టుకుపోయి ఏదో ఉత్తర్వులు తెచ్చామంటున్నారు.

# ఫిరాయింపులపై రగడ

- భారాస ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటికి వెళ్లిన గాంధీ
- లోపలికి చొచ్చుకువెళ్లిన కాంగ్రెస్ కార్యకర్తలు
- రాళ్లు, టమాటాలు, కోడిగుడ్లతో దాడి
- గాంధీ అరెస్ట్.. ఇంటికి తరలించిన పోలీసులు
- భారాస నేతల అరెస్టుతో ఉద్రిక్తత



**హైదరాబాద్, కూకట్‌పల్లి, రాయదుర్గం, నార్సింగి తలకొండపల్లి, కేశంపేట:** పార్టీ ఫిరాయింపులపై హుజూరాబాద్ భారాస ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీల మధ్య ఆరోపణలపర్వం గురువారం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. గాంధీ ఇంటికి వెళ్లి తాను భారాస జెండా ఎగురవేస్తానని కౌశిక్‌రెడ్డి సవాలువిసిరారు. ప్రతిగా హైదరాబాద్ మసీదు బండ ప్రాంతంలోని కౌశిక్‌రెడ్డి ఇంటికి గాంధీ వెళ్లడంతో ఉద్రిక్తత తలెత్తింది. అక్కడ కాంగ్రెస్ శ్రేణులు, భారాస నాయకులు, కార్యకర్తలు బాహాబాహీకి దిగారు. భారాస నేతల అరెస్టు సందర్భంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కౌశిక్‌రెడ్డి తనపై చేసిన వ్యాఖ్యలపై గాంధీ గురువారం ఉదయం నుంచే ఆగ్రహంతో ఉన్నారు. హైదరాబాద్‌లోని వివేకానందనగర్‌లో తన ఇంటికి వచ్చిన కార్యకర్తలతో మాట్లాడుతుండగా... కౌశిక్‌రెడ్డి ఇంటికి వెళ్లి.. బుద్ధి చెప్పాలంటూ అనుచరులు నినాదాలు చేశారు. దీంతో ఆయన భారీ కాన్వాయ్‌తో బయలుదేరారు. కౌశిక్‌రెడ్డి మాటల వల్లే తాను స్పందిస్తున్నానని విలేకరులతో తెలిపారు. ఆయన భారాసలో చీడపురుగని వ్యాఖ్యానించారు. తన ఇంటిపై ఆ పార్టీ జెండా ఎగురవేసే అధికారం కౌశిక్‌రెడ్డికి ఎవరిచ్చారని గాంధీ ప్రశ్నించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలకు టికెట్లు ఇచ్చేటప్పుడు బాత్రూంలోకి వెళ్లి సమాచారాన్ని వేరే పార్టీకి చేరవేసి దళారీలా వ్యవహరించిన తీరు గుర్తుకురాలేదా అని ఆరోపించారు. ఏడున్నర లక్షల మంది ఓటర్లకు తాను ప్రతినిధినని, వారికే జవాబుదారీగా ఉంటానని తెలిపారు. మసీదుబండలో కౌశిక్‌రెడ్డి నివాసానికి వెళ్లిన గాంధీ అనుచరులు రాళ్లు, కోడిగుడ్లు, టమాటాలు విసిరేశారు. పూలకుండీలను ధ్వంసం చేశారు. ఇంట్లోకి దూసుకెళ్తుండగా భారాస కార్యకర్తలు, పోలీసులు వారిని అడ్డుకున్నారు. అప్పటికే కిటికీ అద్దాలు పగిలిపోయాయి. పరిస్థితి విషమిస్తుండడంతో పోలీసులు గాంధీని అరెస్ట్ చేసి నార్సింగి పోలీస్‌ఠాణాకు తరలించారు. సాయంత్రం 6 గంటల ప్రాంతంలో ఆయన్ను ఇంటికి తరలించారు. గాంధీతో పాటు మరికొందరికి సాయంత్రం సమయంలో నోటీసులిచ్చి వదిలేశారు.

#### గృహనిర్బంధం... భారాస ఎమ్మెల్యేల రాక

ఎమ్మెల్యే గాంధీ నివాసానికి వెళ్లేందుకు కౌశిక్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారని తెలుసుకున్న పోలీసులు గురువారం ఉదయం ఆయన్ను గృహనిర్బంధం చేశారు. తనను ఎందుకు అడ్డుకుంటున్నారంటూ కౌశిక్‌రెడ్డి పోలీసులను ప్రశ్నించారు. మేడ్చల్ జిల్లా భారాస కార్యాలయం నుంచి శుక్రవారం ఉదయం వందల మంది భారాస కార్యకర్తలు, నాయకులతో ఎమ్మెల్యే గాంధీ ఇంటికి వెళ్దామంటూ శ్రేణులకు పిలుపునిచ్చారు. కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడి సమాచారం తెలుసుకున్న భారాస నేతలు హరీశ్‌రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాధవరం కృష్ణారావు, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, సబిత తదితరులు ఆయన నివాసానికి చేరుకుని సంఘీభావం ప్రకటించారు.

#### ఉద్రిక్తత మధ్య ఠాణాకు తరలింపు

కౌశిక్‌రెడ్డి ఇంటిపైదాడి చేసినవారిని కఠినంగా శిక్షించాలని, ఎమ్మెల్యే గాంధీపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలంటూ భారాస ఎమ్మెల్యేలు, కార్యకర్తలు మధ్యాహ్నం గచ్చిబౌలిలోని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌కు చేరుకున్నారు. పదుల సంఖ్యలో, నాయకులు, కార్యకర్తలు రావడంతో పోలీసులు అనుమతించలేదు.

## కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యం..
# విద్యార్థుల జీవితాలతో చెలగాటం!

**తప్పులను సరిదిద్దు కోని హిందీ మహా విద్యాలయం**

**అటానమస్ పేరుతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న కళాశాల**

సికింద్రాబాద్ సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి): పరీక్షలో ఫెయిల్ అయి బాధతో కొంతమంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఈ రోజుల్లో పిల్లల్ని చదువులో ప్రోత్సహించాల్సింది పోయి, జరుగుతున్న తప్పుల్ని ప్రశ్నిస్తే ప్రశ్నించిన వారిని టీ సీ లు ఇచ్చి పంపిస్తామని, విద్యార్థులపై కేసులు బనాయిస్తామని తల్లిదండ్రులకు ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడుతున్న వైనం, కలశాలల యాజమాన్యం నిర్లక్షం వల్ల విద్యార్థుల ప్రాణాలకే ముప్పు వాటిల్లే వైనం, విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న సంఘటన విద్యానగర్లో ని హిందీ మహావిద్యాలయం లో వెలుగు చూసింది. హిందీ మహావిద్యలయ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఎగ్జామినేషన్ బ్రాంచ్ లో జరుగుతున్న అవకతవకలపై గురువారం రోజు విద్యార్థులు కళాశాలలో ధర్నాకు దిగారు. పరీక్ష రాసిన విద్యార్థుల మెమో పై అబ్సెంట్ అని తప్పుగా ముద్రించి, పరీక్ష రాసిన విద్యార్థులకు మార్కులు ఒకరి వీ ఇంకొకరికి వేశారని, 80 శాతం విద్యార్థులు బ్యాక్ లాగ్స్ తో వెనుకబడ్డారని, ఇవన్నీ ఎగ్జామినేషన్ బ్రాంచ్ తప్పిదం వల్లే జరిగాయని సాక్షాలతో సహా కొన్ని రోజుల క్రితం కళాశాల ప్రిన్సిపాల్ ను సంప్రదిస్తే తప్పుల్ని సరిచేస్తామని హామీ ఇచ్చారని, హామీ ఇచ్చి నెలరోజులు గడిచిపోయిన ఇంతవరకు తప్పును సరిదిద్దలేదని ప్రశ్నిస్తే బెదిరింపులకు పాల్పడుతున్నారని విద్యార్థులు ధర్నాకు దిగామన్నారు, అటానమస్ కళాశాల కావడం వల్ల విశ్వవిద్యాలయాల నిఘా తక్కువ గా ఉండటం వల్లే కళాశాల లో ఇష్టం వచ్చిన రీతిలో వ్యవహరిస్తున్నారని, న్యాయం జరిగేంత వరకు వెనకాడబోమని విద్యార్థులు భీష్మంచు కూర్చున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ నీ సంప్రదించగా సాఫ్ట్వేర్ మార్చడం వల్ల తప్పిదాలు జరిగాయని, వాటిని సరి చేసి వారం రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని నల్లకుంట ఇన్స్పెక్టర్ కి లిఖిత పూర్వక హామీ ఇచ్చామన్నారు.





## బోడుప్పల్ మేయర్ అజయ్‌కు ఫోటో ఫ్రేమ్‌ను అందజేసిన విజన్ ఆంధ్ర రిపోర్టర్

వాయిస్ టుడే న్యూస్,సెప్టెంబర్ 12 బోడుప్పల్ : బోడుప్పల్ నగర మేయర్ తోటకూర అజయ్ యాదవ్ పదవి బాధ్యతలు చేపడుతున్న సందర్భంగా విజన్ ఆంధ్ర తెలుగు దినపత్రికలో మేడ్చల్ నియోజకవర్గం విజన్ ఆంధ్ర ప్రతినిధి మరాటి మల్లేష్ రాసిన కథనాన్ని ఫోటో ఫ్రేమ్ రూపంలో గురువారం బోడుప్పల్ నగర పాలక సంస్థ కార్యాలయంలో మేయర్ కు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్,బింగి జంగయ్య యాదవ్, చీరాల నర్సింహ్మా,భూక్య సుమన్ నాయక్, కుంభం కిరణ్ కుమార్ రెడ్డిలు పాల్గొన్నారు.



## చెంగిచెర్లలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన మేయర్ అజయ్

వాయిస్ టుడే న్యూస్, సెప్టెంబర్ 12 బోడుప్పల్ : గురువారం మేడ్చల్ నియోజకవర్గం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచర్ల లో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (UPHC) ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ని ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, ఈ ప్రారంభోత్సవంలో మున్సిపల్ కమీషనర్, డిప్యూటీ మేయర్ కొత్త ప్రవంతి కిషోర్ గౌడ్, స్థానిక కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్,కార్పొరేటర్లు సింగిరెడ్డి పద్మా రెడ్డి,బింగి జంగయ్య యాదవ్,భూక్యా సుమన్ నాయక్,కుంభం కిరణ్ రెడ్డి,మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యు.పి.హెచ్.సి ప్రారంభోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి..!



వాయిస్ టుడే న్యూస్, సెప్టెంబర్ 12 బోడుప్పల్ : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మూడో డివిజన్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేయబడిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ఐదవ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, డిప్యూటీ మేయర్ కొత్త ప్రవంతి కిషోర్ గౌడ్ మరియు కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్, బింగి జంగయ్య యాదవ్, కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, భూక్యా సుమన్ మరియు కో ఆప్షన్ సభ్యులు బ్రహ్మన్న గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యా బాబోయ్ కుక్కలు...!

**బి.ఏం.ఆర్.ఎస్ స్కూల్ గణేష్ నగర్ కాలనీ వీదుల్లో స్వైర వీహారం చేస్తున్న కుక్కలు..!**

**భయభ్రాంతులకు గురవుతున్న స్కూల్ పిల్లలు కాలనీవాసులు..!**

వాయిస్ టుడే న్యూస్, సెప్టెంబర్ 12 బోడుప్పల్ : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచెర్ల లో గల 2వ డివిజన్ బి.ఏం.ఆర్.ఎస్ స్కూల్ పరిధి గణేష్ నగర్ కాలనీ వీదుల్లో కుక్కల బేడద రోజు రోజుకు మితిమీరుతుంది. ప్రక్కనే బి.ఎం.ఆర్.ఎస్ స్కూల్ స్కూలుకు వచ్చేదారిలో తిష్ట వేసుకుని దర్జాగా కూర్చుంటున్నాయి. పిల్లల తల్లిదండ్రులు ఉదయం స్కూలుకు పంపాలన్న తిరిగి సాయంత్రం తీసుకుని వెళ్లాలన్నా ఇదే రోడ్డు గుంట నిత్యం వెళ్ళడం జరుగుతుంది. ఆ దారిలో నుండి వెళ్లాలంటే ఎక్కడ కరుస్తాయోనని పిల్లలు, పిల్లల తల్లిదండ్రులు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని వెళ్తున్నారు. 2వ డివిజన్లో బోడుప్పల్ మున్సిపాలిటీ అధికారులు కుక్కల నివారణకై దృష్టి సారించి ఇక్కడి నుండి పట్టుకొని తీసుకవెళ్లేలని ఈ పిచ్చికుక్కల బెడద నుండి మా పిల్లలని, మమ్మలని కాపాడాలంటూ స్కూల్ పిల్లల తల్లిదండ్రులు మరియు స్థానిక ప్రజలు మొరపెట్టుకుంటున్నారు.



# ఘనంగా గణనాధుని నవరాత్రి ఉత్సవాలు

**అమ్మోరు తోట కాలనీలో అన్నదాన కార్యక్రమం**

**భగవంతుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి**

**ప్రజలందరూ భక్తి భావంతో మెలగాలి**

**మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు**

యాచారం: సెప్టెంబర్12(వాయిస్ టుడే) ప్రజలందరూ దైవ సన్మార్గంలో నడిచినట్లయితే శాంతి ముక్తి మార్గం లభిస్తుందని గుండె ప్రసన్న రాఘవేందర్ అన్నారు. యాచారం మండలం నందివనపర్తి గ్రామం అమ్మోరు తోట కాలనీ ఆధ్వర్యంలో గత 19సంవత్సరాలుగా కాలనీలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తుంటారు. నవరాత్రులు ఉత్సవాల భాగంగా ప్రతిష్టించిన గణనాథుడి మండపం వద్ద గుండె ప్రసన్న రాఘవేందర్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అన్నదాన కార్యక్రమం నిర్వహించిన గుండె ప్రసన్న రాఘవేందర్ కుటుంబ సభ్యులు. గణనాథుని పూజా కార్యక్రమానికి హాజరైన మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, మూడేడ్ల వెంకటరెడ్డిని కాలనీ వాసులు



శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాలలో అన్నదానం గొప్పదని తెలిపారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందని అదేవిధంగా ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో సంతోషంగా పండుగ జరుపుకోవాలని పేర్కొన్నారు. ఈ అన్న ప్రసాదాన్ని గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్క గ్రామాల ప్రజలు కూడా పెద్ద ఎత్తున పాల్గొన్నారు. యువత కూడా ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. కులమతాలకతీతంగా వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఆధ్యాత్మిక భావంతో మానసిక శక్తి సిద్ధించడంతో పాటు సేవా దృక్పథం అలవడుతుందని, గ్రామాలలో స్నేహ పూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు. వినాయక చవితి నవరాత్రులు ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో జరుపుకుంటూ లోక కళ్యాణార్థం, క్షేమం కోసం పూజలు, అన్నదానాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నెర్ర శ్రీశైలం, పొలమోని రామకృష్ణ, తెలగమల్ల నరసింహ, పంబాల ఇబ్రహీం, పెరుమళ్ళ యాదయ్య, భూపతి యాదయ్య, రామకృష్ణ, పెరుమల్ల విక్రమ్, శేట్టిమళ్ళ శ్రీకాంత్, తెలగమళ్ల యాదయ్య, ప్రశాంత్, కాలే యాదయ్య, పంబాల అంజయ్య, బిక్షపతి, యాదయ్య, శివాజీ, మరాఠి నర్సింహా, మహేందర్, బండి ఈశ్వర్, అలెగ్జాండర్, గుండె శుభాష్, పెరుమళ్ళ రాజు, వంశి, కర్ణాకర్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై పీఏసీ ఛైర్మన్ అరికెపూడి గాంధీ, ఆయన అనుచరులు చేసిన దాడిని ఖండిస్తూ సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ వద్ద ఆందోళనకు దిగిన బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, గంగుల కమలాకర్, వేముల ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తదితర ప్రముఖులను అక్రమంగా అరెస్ట్ చేసి కల్వకుర్తి వైపు తీసుకువెడుతున్నారు.

## ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు



జూబ్లీహిల్స్ సెప్టెంబర్ 12( వాయిస్ టుడే) సోమాజిగూడ డివిజన్ ఎల్లారెడ్డి గూడలోని అపర్ణ శ్రీ కైలాస్ అపార్ట్మెంట్ అసోసియేషన్ సభ్యులు గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సోమాజిగూడ డివిజన్ కార్పొరేటర్ మనం సంగీత శ్రీనివాస్ యాదవ్ గారిని ఆహ్వానించడం జరిగింది...ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం మరియు ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## బోరబండ లోని నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

జూబ్లీహిల్స్ సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే) బోరబండ లోని నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభించిన బోరబండ కార్పొరేటర్ సతీమణి హబీబా సుల్తానా వారి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..



## గణనాధుని పూజలు నిర్వహించిన మనోజ్ యాదవ్ జూబ్లీహిల్స్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్..



జూబ్లీహిల్స్ సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే) వెంగళరావు నగర్ డివిజన్ లో అనేక వినాయకుని మండపానికి పూజలు అర్పిస్తున్న మనోజ్ కుమార్ యాదవ్ జూబ్లీహిల్స్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మహాగణపతి ఆశీర్వాదాలు అందరి పై ఉండాలి

**పూజా కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి**

వాయిస్ టుడే న్యూస్, సెప్టెంబర్ 12 మేడిపల్లి : వినాయకచవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్ విహారిక కాలనీ సి సెక్టార్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన విఘ్నేశ్వరుడి ఆరవ రోజు పూజ కార్యక్రమంలో 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరిహరిశంకర్ రెడ్డి, పాల్గొని స్వామి వారి ఆశీర్వాదాలు తీసుకోవడం జరిగింది. స్వామి వారి పూజ కార్యక్రమంలో రవి నాయక్ దంపతులు, యాదగిరి దంపతులు, బుచ్చిరెడ్డి దంపతులు, కిరణ్ కుమార్ రెడ్డి మరియు నగేష్ దంపతులు అధ్యక్ష, కార్యదర్శులు రవీందర్ రెడ్డి,విజయ్ కుమార్,ఉత్సవ కమిటీ చైర్మన్ రామాంజనేయ రెడ్డి,కార్యవర్గ సభ్యులు,ఉత్సవ కమిటీ సభ్యులు,పెద్దలు మహిళలు,యువకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



వాయిస్ టుడే

హైదరాబాద్
శుక్రవారం, 13 సెప్టెంబరు 2024



## నాన్టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మనెంట్ చేయాలని ఉప ముఖ్యమంత్రికి వినతి

### ఆల్ యూనివర్సిటీస్ నాన్టీచింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ జేఏసీ

సికింద్రాబాద్, సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలలో పనిచేస్తున్న నాన్టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మనెంట్ చేయాలని తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ నాన్టీచింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ జేఏసీ డిమాండ్ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కలిసి జేఏసీ నాయకులు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కరిస్తామని ఉపముఖ్యమంత్రి హామీ ఇచ్చారని చెప్పారు. తాము ఎన్నో ఏళ్లుగా చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నామని గుర్తు చేశారు. వర్సిటీ అభివృద్ధిలో తమ పాత్రనే ఎక్కువగా ఉందని చెప్పారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పునిచ్చినా వర్సిటీలలో అది అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రానురాను ఉద్యోగుల పదవీ విరమణ అవుతుండడంతో కాంట్రాక్ట్ ఉద్యోగులపై పనిభారం ఎక్కువవుతోందని వాపోయారు. తక్షణమే తమను పర్మనెంట్ చేసి, తమ కుటుంబాల్లో వెలుగులు నింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ ప్రతినిధులు పి. సురేశ్, రాము మైలారం, అంజయ్య, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబానికి పది వేల ఆర్థిక సహాయం అంధజేత

### గొప్ప మనసు చాటుకున్న కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్

యాచారం: సెప్టెంబర్12బర్12 (వాయిస్ టుడే) మాల్ గ్రామానికీ చెందిన యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ నిరుపేద కుటుంబానికి పది వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి తన గొప్ప మనసును చాటుకున్నారు. మాల్ గ్రామానికి చెందిన గుడుగుంట్ల ముత్యాలు అనారోగ్యంతో బాధపడుతునందున వారి కటుంబానికి ఆర్థిక సహాయం 10 వేల రూపాయలను యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ గురువారం రోజు అందజేసారు. ఈ సందర్బంగా బట్టు శ్రీనివాస్ మాట్లాడుతు ప్రతి నిరుపేద కుటుంబానికి తోడుగా ఉండి, తమ వంతు ఆర్థిక సహాయం చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి పేదవాడికి సేవ చేసే గుణం అందరిలో ఉండదు అది కొందరిలో మాత్రమే ఉంటుంది. ధనం కన్నా గుణం గొప్పది అని, తనకు ధనం లేకున్నా, గుణం ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేస్తూ మా కుటుంబం మీకు ఎప్పటికీ రుణపడి ఉంటుందని అన్నారు. నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసే గొప్ప గుణం ధైర్యం ఆ భగవంతుడు ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని ఆర్థిక సహాయం పొందిన గుడుగుంట్ల ముత్యాలు కుటుంబ సభ్యులు అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిన్నోళ్ల జహంగీర్, విహెచ్పిఎస్ అధ్యక్షులు దేరంగుల ఈశ్వర్, హైస్కూల్ చైర్మన్ గుడుగుంట్ల కృష్ణ, చౌదర్ పల్లి బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## గణనాథుని పూజలు నిర్వహించిన నవభారత్ నగర్ వాసులు

జూబ్లీహిల్స్ సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే) జై హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణనాథుని పూజలు ఘనంగా నిర్వహించారు..నవ భరత్ నగర్ లోని గత నాలుగు సంవత్సరాల నుంచి గణపతి దీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు..దీక్షలో పాల్గొన్నవారు అనిల్ కుమార్ .అరుణ్.సుభాష్ సాయిబాబు. అమన్. రవీందర్ నాని .గోపి.అజయ్.వెంకట్ నవభారత్ నగర్ వాసులు పాల్గొన్నారు

## వివేకానంద కళాశాలలో ఘనంగా సాంస్కృత దినోత్సవ వేడుకలు

సికింద్రాబాద్, సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి): సాంస్కృత దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యానగర్ లోని వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో సంస్కృత విభాగం ఆధ్వర్యంలో సాంస్కృత దినోత్సవ వేడుకలు డిపార్ట్మెంట్ హెడ్ ప్రొఫెసర్ డాక్టర్ ముక్తా వాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉస్మానియా యూనివర్సిటీ విశ్రాంత ప్రొఫెసర్ డాక్టర్ రాములు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సంధర్బంగా వారు సంస్కృత భాష గొప్పతనాన్ని వివరిస్తూ సంస్కృత సాహిత్యంలో హస్య రసము గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా. కే ప్రభు, ప్రొఫెసర్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## బాలాజీనగర్‌లో పలు వినాయక మండపాలలో పూజలు నిర్వహించిన మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు



కూకట్‌పల్లి, సెప్టెంబర్ 12(వాయిస్ టుడే) కూకట్‌పల్లి నియోజకవర్గం బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని పలు మండపలలో వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా చిత్తారమ్మా నగర్ మార్కెట్ లో గణేష్ ఉత్సవ్ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మరియు మారుతినగర్ నవ భారత్ అసోసియేషన్, కేపిహెచ్బి కాలనీ రోడ్ నెంబర్ 2, స్ట్రీట్ వెండర్స్ లో .మరియు కేపిహెచ్బి కాలనీ ధనలక్ష్మి సెంటర్ టాకింగ్ బ్రిక్స్, ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేసిన వివిధ అన్నదాన కార్యక్రమాలలో మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్ తదితర అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.




## పారిశుద్ధ్య కార్మికులకు చెత్త తరలింపు బళ్లను పంపిణీ చేసిన కార్పొరేటర్

సికింద్రాబాద్, సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి): జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో సమకూర్చిన చెత్త తరలింపు తోపుడు బళ్లు (వీల్ బారో ఫ్రేమ్) ను బౌద్ధనగర్ డివిజన్లో పారిశుద్ధ్య కార్మికులకు స్థానిక కార్పొరేటర్ కంది శైలజ గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరు బాధ్యతగా స్వీకరించాలని సూచించారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా ప్రజలకు పారిశుద్ధ్య కార్మికులకు సహకరించాలని కోరారు. నూతన తోపుడు బళ్ల ద్వారా పారిశుద్ధ్య కార్మికులకు కొంత శ్రమ తగ్గి, చెత్త తరలింపు సులభతరం అవుతుందని అభిప్రాయపడ్డారు. చెత్త ఆటోలు వెళ్లలేని ఇరుకు గల్లీల్లో సైతం ఈ నూతన బళ్ల ద్వారా చెత్త సేకరణ చేయవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ శానిటేషన్ డీఈ వెంకటేశ్, జవాన్ రాజు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.



## గణనాథుని పూజలు ఘనంగా నిర్వహించిన స్పోర్ట్స్ చైర్మన్..

జూబ్లీహిల్స్ సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే) : వినాయక చవితి సందర్భంగా బోరబండ సైట్ 3 మండపాలకి విచ్చేసిన స్పోర్ట్స్ చైర్మన్ అసదుద్దీన్ పూజలు నిర్వహించారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## గణేషుడి మండపంలో చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి గణనాథుడికి ప్రత్యేక పూజలు

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 12(వాయిస్ టుడే) పాపిరెడ్డి నగర్ లోని రోడ్డు నంబర్ 17 %దీ% బ్లాక్ లో స్థానికులు ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్దకు ముఖ్య అతిథులుగా హాజరై పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పాపిరెడ్డి నగర్ సీనియర్ నాయకుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డిని మరియు ఇతర నాయకులను సదరు వినాయక మండప నిర్వాహకులు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్బంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఆ దేవ దేవుడు విఘ్నేశ్వర స్వామినీ ప్రజలు అందరు చల్లగా ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చర్ల రామకృష్ణా రెడ్డి, గడ్డం రాజేశ్వర రెడ్డి, ఎసిరెడ్డి భూపాల్ రెడ్డి, దొడ్ల రామిరెడ్డి, గంగుల రాజి రెడ్డి, మాయ బాలనర్సయ్య, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, రమేష్ యాదవ్, ఎడ్ల సంపత్ రెడ్డి, శ్రీనివాస్, డాకురీ అక్కిరెడ్డి,కిషోర్, మల్లేశ్ యాదవ్, శరత్ రెడ్డి, కిరణ్, వెంకట్ రెడ్డి, దామోదర్ రెడ్డి, మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.



## యామపూర్ యంగ్ బాయ్స్ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదానం

### అన్నదానంలో పాల్గొన్న నాయకులు గ్రామస్తులు

వాయిస్ టుడే: ఇబ్రహీంపట్నం ప్రతినిధి: సెప్టెంబర్ 12 ఇబ్రహీంపట్నం మండలంలోని యమాపూర్ గ్రామంలో శ్రీ వినాయక చవితి నవరాత్రుల ఉత్సవంలో భాగంగా యంగ్ బాయ్స్ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం స్వామివారికి 21 రకాలుగా నైవేద్యాలు సమర్పించారు. యంగ్ బాయ్స్ యూత్ అధ్యక్షులు తుపారపు జలంధర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతిరోజు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి నైవేద్యంగా సమర్పించాం అన్నదాన కార్యక్రమానికి ముందుకొచ్చిన దాతలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా అర్చకులు నవీన్, అన్నదాతలు, యంగ్ బాయ్స్ యూత్ అధ్యక్షులు తోపరపు జలంధర్,ఉపాధ్యక్షులు జెడి విజయ్, రేండ్ల మహేందర్, సభ్యులు జేడి అశోక్, చెదలు శేఖర్, మిరిదోడి నాగరాజు, చెదలు విక్రమ్ , బస రాజేందర్, కాస మహేందర్, చెదలు నరేష్, బందేల రాజేందర్ , బందేల చిన్న రాజేందర్ , కాస దశరథ ,కాస రఘు, నాయిని హరీష్, కాస శ్రీకాంత్, గుగ్గిల్ల ప్రశాంత్ గౌడ్, బందేల రాజు , గుగ్గిల్ల ప్రణయ్ గౌడ్,జిల్లా సురేందర్ గౌడ్, గోసం శ్రీనివాస్ , గనరపు వంశి, పల్లేమీది మహేందర్, బండేల,రవితేజ, శేఖర్,దినేష్,దేవేందర్,రాజు, ఆశిష్, శేషి , గడ్డం శేషీ,గంట అజయ్, కాత్యం మహేందర్,కార్తీక్, అగ్గు రాకేష్, సందీప్, పవన్ రెడ్డి, బందేల రూపేష్, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులు ర్యాగింగ్‌ను రూపుమాపి సమాజ సేవలో తమవంతు పాత్ర పోషించాలి

### జిల్లా లీగల్ సర్వీసెస్ సెక్రటరీ అరుణకుమారి




హైదరాబాద్, సెప్టెంబర్ 12(వాయిస్ టుడే) తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల ర్యాగింగ్ ను రూపుమాపడంలో అగ్ర భాగములో ఉండాలని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ (సెషన్స్ డివిజన్) హైదరాబాద్ సెక్రటరీ పి అరుణ కుమారి పిలుపునిచ్చారు. ఇబ్రహీం బాగ్ వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో సోషల్ రెస్పాన్సిబిలిటీ, సివిక్ సెన్స్ అండ్ యాంటీ ర్యాగింగ్ పై న్యాయ విజ్ఞాన సదస్సు, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ( సెషన్స్ డివిజన్ ) గురువారం హైదరాబాద్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా సెక్రటరీ అరుణ కుమారి మాట్లాడుతూ ర్యాగింగ్ కు పాల్పడడం వల్ల విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ముప్పు వాటిల్లుతుందని కావున ర్యాగింగ్ ను అణిచి వేయడానికి విద్యార్థులు నడుం కట్టాలని కోరారు. సామాజిక బాధ్యతపై విద్యార్థులు అవగాహన పెంచుకుని సమాజ సేవలో తమ వంతు పాత్రను నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపల్, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు

కూకట్ పల్లి : సెప్టెంబర్ 12(వాయిస్ టుడే) మూసాపేట్ డివిజన్ జనతానగర్ లో ఘననాధునికి ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఘనంగా పూజలు నిర్వహించారు.అసోసియేషన్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మేము గత ఇరవై నాలుగు సంవత్సరాల నుండి ఘననాధుని మండపాన్ని ఏర్పాటు చేసి బస్తీ వాసులము పండగ రోజు తో మొదలయి నవరత్రులు పూజలు నిర్వహించి ఘనంగా నిమజ్జన కార్యక్రమంతో పూర్తి చేస్తామని తెలిపారు.

## జన వికాస ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ

### ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి
### – జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన

జమ్మికుంట సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే): ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన అన్నారు.జన వికాస సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం జమ్మికుంట సెంటర్ పరిధిలోని 18 గ్రామాలలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా పలు రకాల పండ్ల మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలను పెంచి వాటిని సంరక్షించాలని అన్నారు. మొక్కలు పెంచడం వల్ల వాతావరణ కాలుష్యాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడడం మన బాధ్యత అని అన్నారు. జన వికాస సేవా సంస్థ నుండి మహిళలకు కొబ్బరి మామిడి సపోటా జామ పునాస మామిడి లాంటి ఐదు రకాల పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన, కోఆర్డినేటర్లు కే సుమలత ఏ స్వాతి సంజీవన్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ వైష్ణవ కుటుంబాలకు ఎంపీ వద్దిరాజు సాయం

## 50 వరద బాదిత కుటుంబాలకు రేషన్ కిట్లు అందజేత



ఖమ్మం, సెప్టెంబర్, 12: ఖమ్మం మున్నేరు వరద ప్రవాహంలో నిరాశ్రయులైన శ్రీ వైష్ణవ కుటుంబాలను రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పెద్దమనసుతో ఆదుకున్నారు. సుమారు 30 కుటుంబాలకు నెలకు సరిపడా కిరాణ సామాగ్రి కిట్లు అందజేశారు. బాధిత కుటుంబాల దుస్థితిని శ్రీ వేంకటేశ్వర చాత్తాద శ్రీ వైష్ణవ సేవా సమితి రాష్ట్ర కమిటీ ప్రతినిధులు హైదరాబాద్ లో ఎంపీ రవిచంద్ర ను కలిసి ఆయనకు వివరించారు. ఆ కుటుంబాలను ఆదుకోవాలని కోరుతూ.. వినతి పత్రాన్ని అందజేశారు. ఎంపీ రవిచంద్ర ఆదేశాల మేరకు ఆయన క్యాంపు కార్యాలయ సిబ్బంది గురువారం ఖమ్మంలో వాటిని బాధితులకు అందజేశారు. ఇప్పటికే ఎంపీ రవిచంద్ర ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో మున్నేరు నదీ ప్రవాహంలో సర్వం కోల్పోయిన కుటుంబాలకు సుమారు 3 వేల రేషన్ కిట్లు అందజేశారు. వరద ప్రభావానికి నిరాశ్రయులైన ఖమ్మం జర్నలిస్టులను సైతం ఆదుకున్నారు. శ్రీ వైష్ణవ కుటుంబాలకు సైతం ఆయన పెద్ద మనసుతో ఆదుకోవడంలో పట్ల పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రవిచంద్ర క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ సయ్యద్ ఇస్మాయిల్, శ్రీ వైష్ణవ సేవా సమితి జిల్లా ఉపాధ్యక్షులు తిరునగరి వెంకటరమణ, తెలంగాణ ఉద్యమకారుడు వద్దిరాజు యువసేన సభ్యులు నానబాల హరీష్, ఆకుల సాయి, మద్దెల భానుప్రతాప్, తరుణ్, అరుణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ర్యాగింగ్ చేయడం చట్టరీత్యా నేరం

### - మత్తుకు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకోవద్దు
### - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

వేములవాడ, సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే) వేములవాడ పట్టణ పరిధిలోని స్థానిక ఫంక్షన్ హాల్ లో మహిళల రక్షణ,ఈవ్ టీజింగ్,ర్యాగింగ్, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలపై పాలిటెక్నిక్, డిగ్రీ, జెఎన్టి హెచ్యు కలశాలల విద్యార్థిని విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై దిశానిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమైందని అన్ని విద్యాసంస్థల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేసి ర్యాగింగ్ మొదటి దశలోనే కట్టడి చేయాలని,కలశాల యాజమాన్యాలు విద్యార్థుల అలవాట్లను, నడవడికను ఎప్పటికప్పుడు గమనించాలని తెలిపినారు.

విద్యార్థులు ర్యాగింగ్ చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని,తోటి విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తించడం, వారిని ఇబ్బందులకు గురి చేయడం మంచి విద్యార్థి లక్ష్యం కాదు అని తెలిపినారు.విద్యార్థులు సీనియర్స్, జూనియర్స్ అనేది లేకుండా స్నేహపూర్వకంగా కలిసి మెలిసి విద్యనభ్యసించి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలని సూచించారు. ర్యాగింగ్ చేయడం నేరమని, ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది హెచ్చరించారు.ర్యాగింగ్ కు పాల్పడే వారి వివరాలను డయల్ 100 కు తెలియజేసి సమాచారం అందించాలన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలాంటి వ్యసనాలకు బానిసై విద్యార్థులు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. విద్యార్థినిలు మహిళలు మౌనం విడి ముందుకు వచ్చి సమస్యలు పరిష్కరించుకోవాలని,నిర్భయంగా ముందుకు వచ్చి మీ సమస్యలను చెప్పుకున్నాప్పుడే మరింత భద్రత కల్పించగలువుతామని,మహిళలు,విద్యార్థినిలు జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425 కు పిర్యాదు చేసినచో వారి మీద చట్టపరమైన చర్యాలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు.పిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు. ఈ సమావేశంలో ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి,సి.ఐ వీరప్రసాద్, ఎస్.ఐ లు రమేష్, అంజయ్య, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శంకర్, జేఎన్టీయూ కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ చారి , షీ టీమ్ సిబ్బంది , భరోసా సెంటర్ సిబ్బంది , కళాశాల ల యాజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

## పీఎం శ్రీ ఐడిసి బూట్ క్యాంపులో పాల్గొన్న మోడల్ స్కూల్ బృందం



వీణవంక సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే): హైదరాబాద్ లోని వర్ధమాన్ ఇంజనీరింగ్ కాలేజీలో జరిగిన రెండు రోజుల ఇన్నోవేషన్ డిజైన్ మరియు ఎంటర్ప్రెయూనర్షిప్ బూట్ క్యాంప్ లో తెలంగాణ మోడల్ స్కూల్ ఘన్ముక్ల ఉపాధ్యాయులు శ్రావణ్ మరియు విద్యార్థి భరతసింహా రెడ్డి పాల్గొన్నారు. రెండు రోజుల పాటు జరిగిన ఈ శిక్షణా శిబిరంలో విద్యార్థులు వినూత్నంగా ఆలోచించడం, సమాజంలో ఉన్న సమస్యలకు పరిష్కారం కనుగొనడం, నూతన ఆవిష్కరణలు వంటి అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ మరియు జాతీయ ఇన్నోవేషన్ కౌన్సిల్ నిర్వహించాయి. మోడల్ స్కూల్ బృందాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది అభినందించారు.

## మద్యం తాగిన వాహనదారులకు బ్రీత్ అనలైజర్ టెస్టులు

### హెల్మెట్ ధరించని వారికి జరిమానా
### ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి: టౌన్ సిఐ వీరప్రసాద్



వేములవాడ, సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే) వేములవాడ పట్టణంలోని మూలవాగు బ్రిడ్జిపై టౌన్ సిఐ వీరప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. మద్యం తాగిన వారికి బ్రీత్ అనలైజర్ టెస్టులు నిర్వహించారు. హెల్మెట్ ధరించని వాహనదారులకు జరిమానా విధించారు. సిఐ మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడిపిన వారిని కోర్టులో హాజరు పరుస్తామని, హెల్మెట్ ధరించకుండా తిరిగే వాళ్లు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే కుటుంబం చాలా ఇబ్బందులు ఎదుర్కొంటుందని, ప్రతి ఒక్కరు తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని లేనియెడల వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్ఐ రమేష్, ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు సిబ్బంది ఉన్నారు.

# ఖబర్దార్ కౌశిక్ రెడ్డి - కౌశిక్ రెడ్డి చిత్రపటంలో నాలుకను ఫినెయిల్‌తో కడిగిన దేశిని స్వప్న కోటి



జమ్మికుంట సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే): గురువారం రోజు జమ్మికుంట మున్సిపల్ పరిధిలో కొత్తపల్లి లో దేశిని కోటి ఇంటి వద్ద ఎమ్మెల్యే పాడికౌశిక్ రెడ్డి (నాలిక )చిత్రపటానికి ఫినాయిలతో కడగడం జరిగింది. మహిళల జోలికొస్తే మహిళలను కించపరిచే విధంగా వాక్యాలు చేసిన ఖబర్దార్ కౌశిక్ రెడ్డి అని హెచ్చరించిన మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ చేసిన స్వప్న కోటి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కౌశిక్ రెడ్డి ప్రెస్లో మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ నుండి గెలిచిన ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరినందుకు వారికి గాజులు చీర చూయిస్తూ ఇవి కట్టుకొని మీ వాడలలో తిరగండి అని మాట్లాడడం జరిగింది, మహిళల పట్ల ఇలా కించపరుస్తూ మాట్లాడినందుకు అది నోరా మురికి కాల్వన అని కౌశిక్ రెడ్డి నాలిక తో కూడిన చిత్రపటాన్ని పెనాయిలతో కడగడం జరిగింది. కౌశిక్ రెడ్డి ఎప్పుడు సంచలనం ఉండాలని గతంలో తెలంగాణ గవర్నర్ తమిళసై పై బూతు వాక్యాలు మాట్లాడి అప్పుడు కేంద్ర మహిళా కమిషనర్ తనకు నోటీసు ఇచ్చిందు వెంటనే ఢిల్లీకి వెళ్లి నాది తప్పైందని రాతపూర్వకంగా రాసిచ్చి నన్ను క్షమించండి అని చెప్పడం జరిగింది, మొన్న అసెంబ్లీ సాక్షిగా పంచాయతీ శాఖ మంత్రి సీతక్కను కించపరిచే విధంగా మాట్లాడిండు అప్పుడు సీతక్క తగిన సమాధానం చెప్పి బుద్ధి చెప్పింది ఇప్పుడు పార్టీలో చేరిన ఎమ్మెల్యేలకు గాజులు చీరే పంపించి కట్టుకోండి తిరగండి అని మాట్లాడడం జరిగింది అంటే గాజులు చీరలు కట్టుకున్న మహిళలంటే అంత చులకన బలహీనమైన చేతగాని వారు అనీ నీ అర్థం మహిళా అంటే ఏంటో నిన్ను కన్న తల్లిని అడుగు నిన్ను కట్టుకున్న నీ భార్యని అడుగు. నీకు ఓట్లేయరనే కదా నీ భార్యను నీ బిడ్డను వెంటపెట్టుకొని ఓట్లు అడిగావు చస్తాను శవయాత్రకి రండి నేను ఓడిపోతే అని నేను గెలిస్తే విజయోత్సవరాలికి రండి అని మహిళలను సింపతితో ఓట్లు దండుకున్నది నువ్వే కదా మహిళల జోలికొస్తే చెప్పులతో చీపుర్లతో ఇప్పటికే మహిళా సంఘాలు మహిళా నాయకురాలు తిరుగుతున్నారు నీకోసం జాగ్రత్తగా మాట్లాడు వెంటనే మహిళలకు క్షమాపణ చెప్పకపోతే నేను ఈ ప్రాంతం లో తిరుగనివ్వమని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య, మాజీ సర్పంచ్ జిల్లెల్ల తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్లు బొంగోని వీరన్న, మారేపల్లి బిక్షపతి, మేడిపల్లి రవీందర్, ఎలగందుల స్వరూప, శ్రీహరి, పిట్టల శ్వేత రమేష్, శ్రీపతి నరేష్ పొనగంటి సారంగం, పొనగంటి రామ్మూర్తి, గుల్లి పుల్లమ్మ మొగిలి, దేశిని రాధా సదానందం, కుదాడి రాజయ్య, దిడ్డి రాము, రవికంటి రాజు కాంగ్రెస్ నాయకులు ఎప్పటి మధుసూదన్ రెడ్డి మాజీ సర్పంచ్ కరుణాకర్ రెడ్డి తీసిన శ్రీనివాస్ అజయ్ రాజు ఉడుత వెంకటేష్, ఖలీల్, సునీల్, దేవరాజ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ కన్వీనర్ ఎండి సజ్జు పాల్గొన్నారు.

## సికిందర్ గ్రామ ప్రజల సమస్యల 24 గంటల్లో పరిష్కరించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య




భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- అక్రమ పౌతిని 24 గంటలల్లో రద్దు చేయించి మోటకొండూరు మండలం సికిందర్ నగర్ గ్రామప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అండగా నిలిచారు.యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం సికిందర్ నగర్ గ్రామంలో గ్రామస్తులంతా భూ సమస్యతో ఇబ్బంది పడుతున్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ని కలసి తమ సమస్యను తెలిపారు.దీంతో బుధవారం రోజు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సికిందర్ నగర్ గ్రామంలో అధికారులు,గ్రామస్తుల మధ్య క్షేత్రస్థాయిలో భూ సమస్యకు సంబంధించిన అంశం పై విచారణ చేపట్టడం జరిగింది.ఈ అంశాన్ని ఉన్నత అధికారులకు తెలిపి వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలన్నారు.దీంతో 24గంటల్లో అధికారులు అక్రమ పౌతిని రద్దు చేయడం తో మోటకొండూరు మండలం సికిందర్ నగర్ గ్రామ ప్రజలకు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అండగా నిలిచాడన్నారు.



## ఘనంగా దీపోత్సవం

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 12: వినాయక చవితి పర్వదినాలు పురస్కరించుకుని బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలో శ్రీ రాజరాజేశ్వర యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి విగ్రహం వద మహిళాభక్తులచే ఘనంగా దీపోత్సవం నిర్వహించారు. ఓంకారం, శివలింగం ఆకారాలలో ప్రమిదలను వరుసక్రమంలో ఉంచి చమురుతో కూడిన వత్తులను వెలిగించి దీపోత్సవం నిర్వహించారు. ఇట్టి దీపోత్స కార్యక్రమంలో శ్రీ రాజరాజేశ్వర యూత్ సభ్యులు, యువకులు మహిళలలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఏచూరి మరణం పార్టీకి తీరని లోటు



జమ్మికుంట సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే): సిపిఎం పార్టీ ఆల్ ఇండియా కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం సిపిఎం పార్టీకి, ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి అన్నారు. జమ్మికుంట గాంధీ చౌరస్తాలో ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ ప్రముఖ రాజకీయవేత్త, కమ్యూనిస్టు యోధుడు, సిపిఎం ఆల్ ఇండియా కార్యదర్శి, పేదల పక్షపాతి, చివరి శ్వాస వరకు అసమానతలు లేని సమాజం కోసం కృషి చేసిన ఏచూరి మరణం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగిస్తుందన్నారు. సీతారాం ఏచూరి కుటుంబ సభ్యులకు, ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు. ఏచూరి చేసిన ప్రజాపోరాటాలు ఎప్పటికీ స్ఫూర్తి దాయకమని అన్నారు. ఆయన మరణం దేశ రాజకీయాలకు, ముఖ్యంగా వామపక్ష, అభ్యుదయ శక్తులకు తీరని లోటని అన్నారు. విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో అడుగుపెట్టిన ఏచూరి ఐదు దశాబ్దాలుగా జాతీయ రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరించారని అన్నారు. రాజ్యసభ ఎంపీగా, సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యునిగా, జాతీయ ప్రధాన కార్యదర్శిగా మరియు ఆర్థికవేత్తగా, రచయితగా, దేశంలో అందరికీ సుపరిచితుడయ్యారని.. ఏచురి లేని లోటు పూడ్చలేనిదన్నారు. ఒక కమ్యూనిస్టు శిఖరం నేల కూలిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం అశోక్, నాయకులు కొప్పుల శంకర్, చెలుపూరి రాములు, జక్కుల రమేష్ పాల్గొన్నారు.

## కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి అమానుషం - బిఆర్ఎస్ ఎమ్మెల్యేను ప్రభుత్వం కావాలను టార్గెట్ చేస్తుంది

### కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్



హుజురాబాద్ సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే): కాంగ్రెస్ ఎమ్మెల్యే అరకపూడి గాంధీ నువ్వు గుండావా ప్రజా ప్రతినిధివా అని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్ నిప్పులు చెరిగారు. గురువారం హైదరాబాదులోని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నివాసం పై దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. ఎమ్మెల్యే గాంధీ ప్రజా ప్రతినిధిగా కాకుండా వీది గుండాల వ్యవహరించాడని ఆయన అన్నారు. గాంధీ స్వయంగా తానే పార్టీ మారలేదని చెప్పినప్పుడు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కండువా కప్పుకోమని అనడంలో తప్పేముందని అన్నారు. గాంధీ ఇంటికి వెళ్లి సాధారంగా ఆహ్వానిస్తామని చెప్పినా, దాడి చేద్దామని ఉద్దేశపూర్వకంగానే కొంతమంది గుండాలతో కోడిగుడ్లు, టమాటలతో పాటు ఆయుధాలతో కౌశిక్ రెడ్డి ఇంటికి వచ్చారని అన్నారు. గత ప్రభుత్వంలో ప్రతిపక్ష నాయకులు ఎంత అసభ్యంగా మాట్లాడిన ఏనాడు దౌర్జన్యాలకు, దాడులకు దిగలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గూండా ప్రజా ప్రతినిధులతో రాజ్యమేలుతుందన్నారు. మొన్న ఖమ్మం వరద బాధితులను పరామర్శించేందుకు వెళ్లిన ఎమ్మెల్యే హరీష్ రావుతో పాటు ఎమ్మెల్యేలపై దాడి చేశారని అన్నారు. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటికీ ఎఫ్ ఐఆర్ నమోదు చేయలేదని అన్నారు. పదిరోజులు గడవకముందే కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి చేయడం చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వం కావాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలని టార్గెట్ చేస్తుందన్నారు. ఇంత జరుగుతున్న ముఖ్యమంత్రి స్పందించకపోవడం సిగ్గుచేటు అన్నారు.



## సభ్యత్వ నమోదును వేగవంతం చేయండి

### జిల్లా అధికార ప్రతినిధి అలివేలి సమ్మిరెడ్డి

కరీంనగర్ సెప్టెంబర్ 12(వాయిస్ టుడే)గ్రామాల్లో బీజేపీ సభ్యత్వ నమోదు ను వేగవంతం చేయాలని జిల్లా అధికార ప్రతినిధి అలివేలి సమ్మిరెడ్డి సూచించారు.సభ్యత్వ నమోదు మండల స్థాయి కార్యక్రమాన్ని గురువారం తిమ్మాపూర్ మండల కేంద్రం లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన సమ్మిరెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రతీ గ్రామం నుండి ఎంతో మంది బీజేపీ ని ఆదరించారని వారందరికీ సభ్యత్వం ఇచ్చేలా ప్రయత్నం చేయాలని కోరారు. గ్రామానికి ఇద్దరి చొప్పున నియామకమైన ఇంచార్జి లు బూత్ ల వారిగా సభ్యత్వం పై దృష్టి సారించాలని తెలిపారు.రాష్ట్ర స్థాయి నుండి బూత్ స్థాయి కార్యకర్తలందరూ సభ్యత్వం చేసుకోవాలని సూచించారు. 8800002024 ఫోన్ నంబర్ ద్వారా గానీ, నమో ఆప్ ద్వారా గానీ, స్కానర్ ద్వారా గానీ సభ్యత్వం తీసుకోవచ్చుని పేర్కొన్నారు. మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర,జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్,సభ్యత్వ నమోదు ఇంచార్జి లు కిన్నెర అనిల్, గడ్డం అరుణ్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి,చింతం వరలక్ష్మి, వేల్పుల రవీందర్ యాదవ్,వేల్పుల ఓదయ్య, కంది రాజేందర్ రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మేయర్ నిర్వాకంతో అవస్థలు పడుతున్న 30 డివిజన్ ప్రజలు

**పథకం ప్రకారమే ఇటీవల మేయర్ సునీల్ రావు అమెరికా పర్యటన**

**నగర ప్రజలను బలి చేసి కాంగ్రెస్ ప్రభుత్వంపై నిందలు మోపడమా.**

**దొంతి గోపి, 30వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కరీంనగర్**



కరీంనగర్ సెప్టెంబర్ 12(వాయిస్ టుడే)స్మార్ట్ సిటీ పనుల పేరుతో హౌసింగ్ బోర్డు సమీప ప్రాంతమైన 30వ డివిజన్ మారుతి నగర్ లో మంచిగా ఉన్న రోడ్డును తవ్వి నూతన రోడ్డు నిర్మాణం చేపడతామని అనాలోచితంగా ముందస్తుగా డ్రైనేజీ నిర్మాణం చేపట్టి పనులను అర్థాంతరంగా మధ్యలో వదిలి వేయడం వల్ల వర్షాలు పడ్డప్పుడు రోడ్లపై నిలిచిన మురుగు నీరు ఎత్తుగా ఉన్న డ్రైనేజీలోకి వెళ్లలేక రోడ్డుపై ఏర్పడిన గుంతలలో నిండిపోవడంతో మా డివిజన్ ప్రజలు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ దుస్థితికి నగర మేయర్ సునీల్ రావు విధానాలే కారణమని భావిస్తున్నాం, ఈ సమస్యలపై నగరపాలక సంస్థకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా స్పందించలేదు. మేయర్ సునీల్ రావు స్మార్ట్ సిటీ అభివృద్ధి పనుల పేరుతో కమిషన్ల కోసం కక్కుర్తి పడి నాణ్యతతో కూడిన రోడ్లు నిర్మించకపోగా స్మార్ట్ సిటీ పరిధిలో లేని ప్రాంతాల్లో వారి ధన దాహం కోసం రోడ్ల నిర్మాణం చేపట్టడం అందులోనూ కొన్ని ప్రాంతాల్లో అసంపూర్తి పనులు చేపట్టి ఇప్పుడు ఆ ప్రజలకు నరకం చూపిస్తున్నారు. ఈ విధానాలతో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల నగర ప్రజలకు, అధికార యంత్రంగానికి, ప్రజా రవాణా వ్యవస్థకు ఆటకం కలుగుతుందని ముందుగానే ఊహించిన మేయర్ సునీల్ రావు వర్షాలు పడే సమయానికి పథకం ప్రకారమే అమెరికా పర్యటన చేసినట్లుగా ఉంది. కోట్ల రూపాయల కమిషన్లు దండుకోవడం కోసం కాంట్రాక్టర్ల చేత పనులు చేయించి ఇప్పుడు బిల్లులు రాక కాంట్రాక్టర్లు ఇబ్బందులు పడుతుంటే మేయర్ సునీల్ రావు చోద్యం చూస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పై నిందలు మోపుతున్నారు. 30వ డివిజన్ లో నెలకొన్న ప్రధాన సమస్యల పరిష్కారం కోసం త్వరలోనే డివిజన్ ప్రజల పక్షాన గౌ.జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ విన్నవిస్తాము.

## తల్లి కడుపునుండి బయటికి రావడం పాపమా?

**హుజూరాబాద్‌లో హృదయ విదారక ఘటన – మాతృత్వానికి మచ్చ**

**పసికందును బట్టలో చుట్టి పొదల్లో వదిలేసిన కర్కశ తల్లి**



హుజూరాబాద్ సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే): తల్లి పొత్తిళ్లలో ఉండాల్సిన ఓ పసికందును వదిలేసి వెళ్లిన కర్కశమైన ఓ మాతృమూర్తి.. అమ్మ తనానికే మాయని మచ్చ తెచ్చింది. హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామశివారులోని హనుమాన్ దేవాలయం కాకతీయ కెనాల్ వద్ద పసికందును గుర్తుతెలియని వ్యక్తులు వదిలి వెళ్లారు. వివరాల్లోకెళ్తే.. ఇదే గ్రామానికి చెందిన గుండేటి చొక్కారెడ్డి అనే వ్యక్తి తన టాక్టర్ ను కడగడానికి కాలువలోకి తీసుకెళ్లాడు. అక్కడే చిన్న చెట్టు వద్ద పసికందు గొంతు వినిపించింది. దగ్గరికి వెళ్లి చూడగా బట్టల్లో చుట్టి చిన్న సంచిలో ముళ్ళు కట్టిన దానిలో పసికందు లభ్యమై%శీ%ది. వెంటనే స్థానికులకు సమాచారం ఇచ్చాడు. ప్రాణంతో ఉండడంతో పోలీసులకు సమాచారం ఇవ్వడంతో టౌన్ సిఐ తిరుమల్ సంఘటన స్థలానికి చేరుకొని తన వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చాడు. వైద్యులు పరీక్షలు నిర్వహించి బాబు పుట్టి 24 గంటలు అవుతుందని, ఎలాంటి ప్రాణాపాయం లేదని తెలిపారు. ఏసీపి శ్రీనివాస్ జి, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ చందు, ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని బాబు ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సూచనల మేరకు శిశువుని కరీంనగర్లోని మాత శిశు సంరక్షణ కేంద్రాన్ని తరలిస్తామని పోలీసులు తెలిపారు.

## చెక్ బౌన్స్ కేసులో నిందితుడికి జైలు శిక్ష

వరంగల్ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 12: వరంగల్ నగరంలోని పాపయ్య పేట్ ప్రాంతానికి చెందిన శ్రీరామోజు రాకేశ్ అనే వ్యక్తి తాను, తన స్నేహితులతో కలిసి గిర్మాజీపేటలో గల సాయినాథ్ పాన్ బ్రోకర్స్ %డ% ఫైనాన్సియర్స్ వారి నుండి 2014 జూలై 16వ తేదిన రూ.1,20,000/- లు అప్పుగా తీసుకున్నారు. 24% వడ్డీ తో అందుకు తగిన ప్రామిసరీ నోటు వ్రాసి ఇచ్చారు. తర్వాత అట్టి బాకీ డబ్బు వడ్డీతో కలిపి రూ.1,20,880/- లు తిరిగి చెల్లించడానికి గాను ఐసిఐసిఐ బ్యాంక్, వరంగల్ బ్రాంచి గలది 2017 జూన్ 12 తేదిన వ్రాసి ఫైనాన్స్ వారికి ఇవ్వడమైనది. వారు అట్టి చెక్కును తమ ఖాతాలో వేయగా డబ్బులు లేకపోవడం తో చెక్ బౌన్స్ అయింది. ఇట్టి విషయమై శ్రీరామోజు రాకేష్ పై సాయినాథ్ ఫైనాన్స్ వారు చట్టపరమైన చర్యలు కోరుతూ కోర్టులో కేసు వేశారు. ఇట్టి కేసులో 138 ఆఫ్ నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్స్ ఆక్ట్ ప్రకారం విచారణలో నిందితుడు శ్రీరామోజు రాకేశ్ నేరం చేసినట్లు ఋజువైనందున వరంగల్ 4వ అదనపు జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జీ.శశి నిందితుడు శ్రీరామోజు రాకేశ్ కు గురువారం నాడు 6నెలల కారాగార శిక్ష మరియు రూ.1,40,000/- లు జరిమాన విదిస్తూ తీర్పు ఇచ్చారు. బాధిత సాయినాథ్ ఫైనాన్స్ కాంప్లయినెంట్ తరుపున కోర్టులో న్యాయవాదులు అల్లాడి వీరభద్రయ్య, అల్లాడి వీరేందర్ లు కేసును నడిపించారు.

# ఎస్ఆర్ఆర్ కళాశాలలను సందర్శించి పట్టభద్రుల మద్దతు కోరిన “అల్ఫోర్స్” నరేందర్ రెడ్డి



కరీంనగర్ సెప్టెంబర్ 12(వాయిస్ టుడే)ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ప్రఖ్యాతిగాంచిన ఎస్ఆర్ఆర్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో తాను విద్యను అభ్యసించడం పూర్వజన్మ సుకృతం అన్నారు ప్రముఖ విద్యా వేత్త, “అల్ఫోర్స్” విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎస్ ఆర్ ఆర్ డిగ్రీ , పీజీ కళాశాల అధ్యాపకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్, అదిలాబాద్,నిజామాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.... తాను చదువుకున్న ఎస్ ఆర్ ఆర్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలకు విచ్చేసి సమావేశం నిర్వహించడం ఆనందంగా ఉందని, పట్టభద్రుల ఎమ్మెల్సీ బరిలో నిలుస్తున్న సందర్భంగా ప్రభుత్వ లెక్చరర్లను కలిసి వారి మద్దతును కోరుతున్నానని, తనకు ఒక అవకాశం ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన భవన మంజూరి గురించి ప్రభుత్వంతో చర్చిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ,అధ్యాపక ,అధ్యాపకేతర సిబ్బంది ఉన్నారు విద్యా వ్యతిరేక విధానాలను విద్యార్థులు తిప్పి కొట్టాలి ఏ ఐ సి టి యు జాతీయ అధ్యక్షులు మా రెడ్డి వెంకట్ రెడ్డి ఈరోజు భారత్ ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యుఎస్ఎఫ్ఐ)తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కరీంనగర్ లో మూడు రోజులపాటు జరిగే రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశాల సందర్భంగా ఈరోజు భారీ ర్యాలీని తెలంగాణ చౌక్ నుండి రెవెన్యూ గార్డెన్ వరకు దాదాపు 1000 మంది విద్యార్థులతో నిర్వహించి అనంతరం బహిరంగ సభను రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ రవి అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించడం జరిగింది దీనికి ముఖ్యఅతిథిగా ఏ ఐ సి టి యు జాతీయ అధ్యక్షులు మా రెడ్డి వెంకట్ రెడ్డి హాజరైనారు అనంతరం ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ విద్యార్థులు నిరంతరం విద్యారంగ సమస్యల పరిష్కారానికై నిరంతరం సమరశీ ల పోరాటలు నిర్వహించాల్సిన బాధ్యత వారిపై ఉందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వల్ల విద్య రోజు రోజుకు అందని ద్రాక్షలాగా మారిందని పేదవాడికి మరింత దూరం చేసేగా ప్రభుత్వాలు కుట్రలు చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే బీజేపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల యూపీఎస్సీ నీట్ నెట్టు లాంటి ప్రాముఖ్యత గల పరీక్ష పేపర్లు లీక్ అవ్వడం సిగ్గుచేటు అన్నారు. ఈ లీకులకు బాధ్యత వహిస్తూ నరేంద్ర మోడీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే నూతన జాతీయ విద్యా విధానం పేరుతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రల హక్కులను హరిస్తుందని దానివల్ల దేశ సమగ్రత దెబ్బతింటుందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ తీరు పట్ల రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యమించాల్సిన అవసరం ఉందని ప్రభుత్వాలకు గుర్తు చేశారు. అలాగే నీట్ పరీక్ష పై కేంద్రం తక్షణమే స్పందించి బాధిత విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆ సంఘ రాష్ట్ర అధ్యక్ష ,కార్యదర్శులు మాదం తిరుపతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలని లేని పక్షంలో ఎమ్మెల్యేల ఇళ్ళ ముందు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు అలాగే తక్షణమే యూనివర్సిటీలకు రెగ్యులర్ విసిల నియమించాలని ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ ఇతర పోస్టులను భర్తీ చేయాలని కోరారు ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ ఏర్పాటు చేయాలని అన్నారు. గురుకుల పాఠశాల సమస్యలను పట్టించుకోకపోవడం వల్ల అనేకమంది విద్యార్థులు అనారోగ్యాల పాలై ప్రాణాలు వదులుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు పేద విద్యార్థుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం కపట ప్రేమను చూపుతుందని మండిపడ్డారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేట్ యూనివర్సిటీల దోపిడీపై తక్షణమే స్పందించి కమిటీ ఏర్పాటు చేయాలని మరియు రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై పెద్ద ఎత్తున అందాల కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పలువు వక్తలు హాజరై మాట్లాడారు జాతీయ కార్యదర్శి మోర్తాల చందర్రావు ఏఐకేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరెడ్డి యూఎస్ఎఫ్ఐ కేంద్ర నాయకులు ఉదయ్ కుమార్ ట్రస్మ మాజీ రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు రాష్ట్ర ఉపాధ్యక్షులు సూరి, నాగేష్, తిరుపతి, రాష్ట్ర సహాయ కార్యదర్శి రాజేష్ నాయక్, తిరుపతి, వంగూరు వెంకటేశ్వర్లు, నీలిమ అనురాధ, వీరబాబు, రంగస్వామి, పరశురాం, వెంకటేష్, జిల్లా అధ్యక్షుడు రాహుల్ జిల్లా నాయకత్వం 1500 మంది విద్యార్థులు పాల్గొన్నారు.




## గణేష్ నిమజ్జనంకు ఏర్పాట్లు పూర్తి

### మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా సెప్టెంబర్-12(వాయిస్ టుడే): గణేష్ నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు అన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ సమావేశ మందిరంలో నిర్వహించిన సాధారణ సమావేశంలో చైర్ పర్సన్ మాట్లాడుతూ పట్టణం లో సోమవారం జరగబోయే గణేష్ నిమజ్జనంకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని రహదారులను శుభ్ర పరచడంతో పాటు రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చివేస్తున్నామని తెలిపారు.క్రేన్ సహాయం ద్వారా గణేష్ లను స్థానిక పెద్ద చెరువులో నిమజ్జనం చేసేందుకు, ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బారికేడ్లు, లైటింగ్ సిస్టమ్, గజ ఈతగాళ్ళను, అందుబాటులో ఉంచామని మంచి నిటి సదుపాయం, టెంట్లు కుర్చీలు వేసేందుకు కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారన్నారు.ఈ సమావేశం లో వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, కౌన్సిలర్లు పసెడ్ల మమత సంపత్, నిషాద్ రఫీక్, పారుపల్లి జ్ఞానేశ్వరి గుణపతి, కూకట్ల గోపి, గొట్టం లక్ష్మి మల్లయ్య, అనుమల అరుణ బాబురావు, రెవెల్లి తిరుపతి, దున్నపోతుల రాజయ్య, గుర్రాల శ్రీనివాస్, మేనేజర్ అలిమొద్దిన్ , సిబ్బంది పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన వితరణ



వరంగల్ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 12 : రంగా సాయి పేట లోని కటిక వాడ లో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం కుంకుమ పూజా కార్యక్రమం వైభవోతేంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని గణనాధుని ఆశీస్సులు పొందారు. వినాయక మండపం లో ఛత్రపతి శివాజీ మహారాజ్, బాల గంగాధర తిలక్ చిత్ర పటాలతో కూడిన సూక్తులు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో 42వ డివిజన్ కార్పొరేట్ గుండు చందన పూర్ణచందర్, ఆర్ వై ఎఫ్ సభ్యులు, రావుల నవీన్, ప్రవీణ్, నరేష్, సురేష్, మహేష్, హరీష్, మధు, రాహుల్, అజయ్, విరాట్, గోగికార్ నర్సోజీ, నాగరాజు, సాయి చంద్, విజయ్, శ్రీకాంత్ నాగరాజు, టీంగిలికార్ శివాజీ మండల చిరంజీవి, రమేష్, హరీష్,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యార్థులకు భద్రత కరువు

**గురుకుల పాఠశాలను సందర్శించిన దాసరి ఉష**

**పాము కాటుకు గురైన విద్యార్థిని పరామర్శించిన ఉష**



సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్-12(వాయిస్ టుడే): సుల్తానాబాద్ మున్సిపల్ పరిధి శాస్త్రి నగర్ లో గల గురుకుల పాఠశాలను సందర్శించిన పెద్దపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విద్యార్థులకు భద్రత కరువైందని అన్నారు.విద్యార్థులకు సరైన సదుపాయాలు లేవని విద్యార్థులందరూ తమ సమస్యలను ఉష తో చెప్పడం జరిగింది.భావితర భవిష్యత్తులను తీర్చిదిద్దడానికి ఎన్నుకున్న నాయకులు లేరని ప్రాణాలకు భరోసానివ్వలేక పోతున్నారు అని ప్రభుత్వంపైన మండిపడ్డారు

### విద్యార్థులు ఆవేదన

వర్షం వచ్చినప్పుడు క్లాస్ రూమ్ లోకి వచ్చే వరద నీరును సైతం విద్యార్థులే క్లీన్ చేసుకోవడం జరిగిందని తెలిపారు. గురుకులం చుట్టూ పొలాలు ఉండడం వల్లప్రమాదకర కీటకాలు పాములు తేలు, జెర్రీలు తదితర విషపురుగులు పాఠశాలలకు రావడం జరుగుతుందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేసినట్లు దాసరి ఉష పేర్కొన్నారు.గురుకులంలో ఉండే బాత్రూంలో శానిటైజర్ లేకపోవడం వల్ల విద్యార్థులు మూత్ర విసర్జనకు బయటికి వెళ్లడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు.కనీసం విద్యార్థులు తినే అన్నంలో కూడా నాణ్యత ప్రమాణాలు పాటించకుండా పురుగులు రాళ్ళ వచ్చిన ఆహార పదార్థాలు విద్యార్థులకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటివరకు ప్రజల సమస్యలను కాదు విద్యార్థి విషయాలను కూడా తీర్చలేని స్థితిలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ నాయకులు ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలని కోరారు. విద్యార్థులకు సరైన సదుపాయాలు కలిపిస్తూ వారి ఆరోగ్యానికి హానికరం కలగకుండా చూసుకోవాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో చిన్నకల్వల ఎంపీటీసీ గుర్రం సంపత్, తెలంగాణ జాగృతి నాయకులు బొల్లం భూమేష్, భూమేష్, తోట వెంకటేష్ పటేల్, గుర్రం వంశీ, శ్రావణ్ తెలంగాణ ఉద్యమకారులు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏ.వి.వి కళాశాలలో ఎయిడ్స్ నియంత్రణ అవగాహన సదస్సు

వరంగల్ ( వాయిస్ టుడే) సెప్టెంబర్ 12 : ఏ వి వి కళాశాల ఎన్.ఎస్.ఎస్ విభాగము, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ హనుమకొండ ,వరంగల్ విభాగము సంయుక్త ఆధ్వర్యంలో హెచ్ఐవి/ ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమన్ని గురువారం నాడు ఏ. వి.వి కళాశాల లో నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారత జాతీయ ఎయిడ్స్ నియంత్రణ ఆర్గనైజేషన్ యొక్క అడిషనల్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ భవాని సింగ్ ముఖ్యఅతిథిగా వచ్చారు ప్రత్యేక అతిథిగా తెలంగాణ ఎయిడ్స్ నియంత్రణ అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ ప్రసాద్ రావడం జరిగింది. కార్యక్రమాన్ని ముఖ్యఅతిథి జాతీయ ఎయిడ్స్ నియంత్రణ ఆర్గనైజేషన్ అడిషనల్ డైరెక్టర్ జనరల్ భవాని సింగ్ ప్రారంభించి మాట్లాడుతూ హెచ్ఐవి పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ముఖ్యంగా లైఫ్ స్కిల్స్ లక్షముపై శ్రద్ధ పెట్టాలని తద్వారా ఉన్న స్థితికి రావాలని ఈ ప్రోగ్రాముకు 87 ఫీట్ల రెడ్ రిబ్బన్ మరియు 11 ఫీట్ల బ్లడ్ డ్రాప్ తో వినూత్నంగా ఆర్గనైజేషన్ చేసిన ఎన్ఎస్ఎస్ అధికారి కోడిమాల శ్రీనివాసరావును ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు, అలాగే స్టేట్ అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం యువత కోసం, యువతలో మార్పు తీసుక రావాలని, మీ జీవితంలో మార్పులు తెచ్చుకోవాలని, హెచ్ఐవి కి దూరంగా ఉండాలని చాపకింది నీరుల హెచ్ఐవి ఇంకా ఉందని గత సంవత్సర రికార్డుల ప్రకారం చూస్తే 11,000 కొత్త హెచ్ఐవి




పాజిటివ్ కేసులు ఆవిర్భవించాయని ఇది చాలా ప్రమాదకరమని ప్రతి ఒక్కరూ ఉన్నత ఆశయాలు ,విలువలతో ముందుకు సాగాలని కోరుతూ ఈ కళాశాల పూర్వ విద్యార్థిగా తను ఇక్కడికి రావడం చాలా సంతోషంగా ఉన్నదని అన్నారు. అలాగే కళాశాల సెక్రటరీ %ఒ% కరస్పాండెంట్ విజయకుమార్ మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ మరియు రక్తదాన శిబిరంలో అవగాహన సదస్సులు, కార్యక్రమంలో రక్తదాన శిబిరంలో ఏవివి ఎప్పుడు ముందుంటుందని మాకు ఈ మంచి జాతీయస్థాయిలో ఈ మంచి అవకాశం ఇచ్చినందుకు జిల్లా వైద్యాధికారులకు ధన్యవాదాలు తెలిపారు,ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ. విజయేందర్ రెడ్డి,డిస్టిక్ మెడికల్ డిఎంహెచ్ఓ అడిషనల్ మదన్ మోహన్ ,డాక్టర్ , ప్రసాద్, అశోక్ రెడ్డి, డిపిఎం మాధురి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు, కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎస్.అనిత,డాక్టర్ శ్రీధర్,సంజీవ జి, శ్రీనివాస్,వై చండీశ్వర్, ఎన్ఎస్ఎస్ వాలే సీనియర్ వాలంటీర్లు ఫయాజ్,శ్రీతేజ్ ఇతర వైద్య జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## రైల్వే స్టేషన్ వద్ద 10 కిలోల వెండి పట్టివేత

వరంగల్ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 12: ఎటువంటి బిల్లులు లేకుండా అక్రమంగా వెండి ఆభరణాలను తరలిస్తున్న వ్యక్తులను అరెస్టు చేసిన ఘటన గురువారం ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఏసిపీ నందిరాం నాయక్ తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ రైల్వే స్టేషన్ ప్రాంతాల్లో గురువారం సాయంత్రం సీఐ మచ్చ శివకుమార్ ఆధ్వర్యంలో ఎస్సై వెంకన్న మరియు ఇంటర్ సెప్టార్ సిబ్బంది సురేందర్, మల్లయ్య కలిసి రైల్వే స్టేషన్ దగ్గర వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా రాత్రి 7 గం.ల ప్రాంతంలో ముగ్గురు వ్యక్తులు అనుమానస్పదంగా హ్యాండ్ బ్యాగ్ తో వెళ్తుండగా అక్కడ విధుల్లో ఉన్న పోలీసు సిబ్బంది వారిని ఆపి తనిఖీ చేయగా వారి వద్ద సుమారు 10 కిలోల వెండి కాళ్ళ పట్టీలు ఉన్నాయి. అట్టి వెండి పట్టిలను సిద్దిపేట నుండి తీసుకొస్తున్నారని చెప్పగా, దానికి సంబంధించి ఎటువంటి ఆధారాలు చూపెట్టకపోవడంతో ఇద్దరు పంచుల సమక్షంలో పంచనామ నిర్వహించి తమిళనాడు రాష్ట్రం సేలంకి చెందిన ముగ్గురు కన్నన్, మురుగేషన్ మరియు గోకుల్ మరియు సుమారు పది కిలోల వెండి పట్టీలను స్వాధీనపరచుకొని ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ కి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సిఐ ఎం. శివకుమార్, ఎస్ఐ వెంకన్న, కానిస్టేబుళ్లు సురేందర్, మల్లయ్య పాల్గొన్నారు.

## గణేష్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం, ఘనంగా కుంకుమ పూజలు



వాయిస్ టుడే ప్రతినిధి వేములవాడ సెప్టెంబర్12: వినాయక నవరత్రోత్సవాల్లో భాగంగా గురువారం వేములవాడ మున్సిపల్ పరిధిలో గల కాశాయపల్లి లోని గణేష్ యూత్ వినాయక మంటపం వద్ద గ్రామ పురోహితులు బాయ్ సుమన్ శర్మ పంతులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కుంకుమ పూజా కార్యక్రమం మహిళల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.అనంతరం పెద్ద ఎత్తున గణేష్ యూత్ నిర్వాహకులు సుమారు రెండు వందల మంది గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గణేష్ యూత్ సభ్యులు గ్రామ ప్రజలు వివిధ పార్టీల నాయకులు వినాయకున్ని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. గణేష్ యూత్ ఉప అధ్యక్షులు బుర్ర శేఖర్, గోస్కుల ప్రభాకర్, చేకూర్తి రమేష్, చేకూర్తి సత్తిష్, కోడం గోవర్ధన్, మదాం శంకర్, సంక్కుర్తి రాజయ్య, సంక్కుర్తి రాములు, సంక్కుర్తి నాగరాజు, మీలుకుల పర్శరాములు, గోస్కుల రమేష్, కోడం అరవింద్, బుర్ర అజయ్, మదాం రాకేష్, మదాం అభిరామ్, ప్రశాంత్, మొండయ్య, లింగారెడ్డి, మోహన్, లచ్చయ్య, వేణు, తదితరులు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## ప్రతి ఒక్కరు భక్తి భావం పెంపొందించు కోవాలి

### పాలకుర్తి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి



తొర్రూర్ సెప్టెంబర్ 12 వాయిస్ టూడే: మన మందరం భక్తి భావం పెంపొందించు కోవాలని,ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని పాలకుర్తి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి తెలియ చేశారు.గురువారం తొర్రూర్ డివిజన్ కేంద్రం లోని 16 వ వార్డ్ లో బాల వినాయక యూత్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజ లు నిర్వహించి అన్న ప్రసాద వితరణ ప్రారంభించారు.స్థానిక కౌన్సిలర్ బిజ్జాల మాధవి-అనిల్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన మహా అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భం గా-మాట్లాడుతూ.,వినాయకుని కి పూజ లు చేయడం వల్ల కష్టాలు తొలగి పోతాయని,వినాయక చవితి పండగ ను ప్రజలంత భక్తి శ్రద్ధల తో,ఆనందం గా జరుపు కోవాలని తెలిపారు.ప్రజలందరు గణేష్ పర్వ దినాన్ని భక్తి శ్రద్ధల తో జరుపు కోవాలని,కోరారు.జ్ఞానం,శ్రేయస్సు,అదృష్టాని కి స్వరూపుడు గా వినాయకుడి ని కొలుస్తామని తెలియ చేశారు.దైవ ఆశీస్సు ల తో ఎలాంటి అడ్డంకులు లేకుండా వ్యక్తి గత,సామూహిక లక్ష్యాలు సిద్ధిస్తాయని పేర్కొన్నారు.నూతన విశ్వాసం,సంకల్పం తో సరి కొత్త ప్రారంభాలు నియోజక వర్గ సమగ్రాభివృద్ధి ని తీసుక రావాలని ఆకాంక్షించారు.ప్రతి శుభ కార్యం మొదలు పెట్టేటపుడు ప్రథమ పూజ లు అందు కునే వినాయకుడి నే పూజిస్తామన్నారు.గణపతి నవ రాత్రి ఉత్సవాల ను అందరు భక్తి శ్రద్ధల తో జరుపు కోవాలని కోరారు.600 మంది కి అన్న ప్రసాద వితరణ చేయడం అభినంద నీయమన్నారు.కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,స్థానిక కౌన్సిలర్ బిజ్జాల మాధవి-అనిల్ కౌన్సిలర్ పేర్ల యమున-జంపన్న, నాయకులు గంజి.ప్రసాద్‌రెడ్డి, కందాడి.అచ్చిరెడ్డి, ధరావత్.సోమన్న, దొంగరి.శంకర్, ఎం సాయిరాంగౌడ్, టి.విక్రాంత్,సరిత స్థానిక వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఓ వ్యక్తి అదృశ్యం మిస్సింగ్ కేసు నమోదు



వాయిస్ టుడే ప్రతినిధి ఎల్లారెడ్డిపేట , సెప్టెంబర్ 12: ఎల్లారెడ్డిపేట మండలం హరిదాస్ నగర్ గ్రామానికి చెందిన ఉత్తర్ల రాజేందర్ (55 ) అనే వ్యక్తి అదృశ్యం పై మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామాకాంత్ తెలిపారు. హరిదాస్ నగర్ గ్రామానికి చెందిన రాజేందర్ అనే మేస్త్రీ జూన్ నెలలో చీరలవంచకు పనిమీద వెళ్లి వస్తానని మూడు నెలలైనా తిరిగి రాలేదని ఆచూకీ దొరకడం లేదని అతని భార్య రేణవ్వ ఎస్ఐ కి పిర్యాదు చేసింది. కుటుంబ సభ్యులు బంధువుల ఇండ్లలో చుట్టుపక్కల వారి ఇండ్లలో వెతకగా అతని ఆచూకీ లభించకపోవడంతో చివరకు ఎల్లారెడ్డిపేట ఎస్సై రమాకాంత్ కి ఫిర్యాదు చేసింది ఆమే పిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమాకాంత్ తెలిపారు.

# కీటక జనిత వ్యాధులను నియంత్రించాలి



వరంగల్ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 12 : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాజీపేట వెంకటరమణ గురువారం నాడు జిల్లాలోని డిప్యూటీ డిఎం%ఒ%హెచ్వోలు, ప్రోగ్రాం ఆఫీసర్లు, అన్ని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, గ్రామీణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఎం ఎల్ హెచ్ పి లు,సబ్ యూనిట్ ఆఫీసర్లతో జూమ్ మీటింగ్ ద్వారా కీటక జనిత వ్యాధులు మరియు సీజనల్ వ్యాధులపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిఎం & హెచ్ ఓ జిల్లాలోని డివిజన్ల వారీగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా నమోదైన డెంగ్యూ కేసుల వివరాలు తెలుసుకొని చేపడుతున్న డెంగ్యూ వ్యాధి నివారణ కార్యక్రమాలను సమీక్షించారు.ప్రస్తుతం జిల్లాలోని నర్సంపేట డివిజన్ లో డెంగ్యూ వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉన్నందున సంబందిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, మున్సిపల్ గ్రామపంచాయతీ సిబ్బందితో సమన్వయం చేసుకొని డెంగ్యూ వ్యాధి ప్రభావిత ప్రాంతాలలో యాంటీ లార్వల్ ఆపరేషన్ చేపట్టాలని, ఇండ్ల లోపల పైరిత్రిమ్ స్ప్రే చేయించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు వైద్య సిబ్బంది చే ఇంటింటి ద్వారా సర్వే చేపట్టాలని విస్తృతంగా వైద్య శిబిరాలు నిర్వహించి వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. మండలాల పరిధిలోని సంబంధిత శాఖల అధికారులను సమన్వయం చేసుకొని వ్యాధి నివారణ కార్యక్రమం లో భాగంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు ఆంటీ లార్వల్ ఆపరేషన్ లు చేపట్టాలని, నీరు నిల్వ ఉన్న ప్రదేశాలలో ఆయిల్ బాల్స్ వేయాలని, అన్ని గ్రామాలలో గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో సాయంత్రం పూట ఫాగింగ్ చేయించాలని ఆదేశించారు.

ప్రజలు కూడా వ్యాధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా జ్వరం రాగానే ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోని చికిత్స పొందాలని కోరారు.

ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ, కాచి చల్లార్చి వడబోసిన నీటినే తాగాలని, నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను సేవించకుండా తాజాగా వేడిగా ఉన్న పరిశుభ్రమైన ఆహారాన్ని భుజించాలని తద్వారా వ్యాధుల బారిన పడకుండా చూసుకోవాలని తెలిపారు. వైద్య సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహించినచో శాఖ పరమైన చర్యలు తీసుకొనబడునని ఈ సందర్భంగా అయన హెచ్చరించారు. ఈ సమీక్షా సమావేశంలో డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ గోపాలరావు, డాక్టర్ ప్రకాష్, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ మోహన్ సింగ్, డాక్టర్ పద్మశ్రీ, డిప్యూటీ డెమో అనిల్, ఇన్చార్జ్ ఏఎంఓ శ్రీనివాస్, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు ఎం ఎల్ హెచ్ పి లు, సూపర్వైజర్లు సదానందం, అంజద్, డీడియం నితిన్ తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వం నూతన విద్య విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలి

### టిఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్

దంతాలపల్లి సెప్టెంబర్12(వాయిస్ టుడే): టిఎస్ యూటీఎఫ్ దంతాలపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు మరియు సమస్యల సేకరణ కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని దంతాలపల్లి,బొడ్లాడ, దాట్ల, రేపోని, ముప్పారం పాఠశాలలను సందర్శించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్ వాడీలను పూర్వ ప్రాథమిక పాఠశాలలుగా తల్లిదండ్రులు గుర్తించటం లేదని కనుక 1,2,3 తరగతులను అంగన్ వాడీలకు అప్పగించటం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల మూసివేతకే దోహదపడుతుందని అన్నారు . ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లోనే పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించాలని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలనీ అన్నారు.

ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను సెమీ రెసిడెన్షియల్ గా మార్చాలనే ప్రతిపాదన ఆహ్వానించతగినదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన విద్యా విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయొద్దన్నారు. పెండింగ్ లో ఉన్న డీఏ లను ప్రకటించాలని, ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లు సీపీఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కె నాగమల్లయ్య, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కొండ యాకయ్య కొమ్మనబోయిన వంశీకృష్ణ, రాపోల్ విజయ్ కుమార్ ,భుక్య పార్వతీ రాథోడ్, ఈదురు రమేష్, అందే చిరంజీవి, కొమ్మనబోయిన వెంకన్న ,కళ్యాణ్ రామారావు, మహంకాళి రమేష్ మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యం తో ఏ ఎన్ యం మృతి



వరంగల్ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 12: నగరం లో కరిమాబాద్ యూ పి హెచ్ సి,లో ఏ ఎన్ ఎమ్ గా విధులు నిర్వహిస్తూన్న అరుణ అనే ఏ ఎన్ ఎమ్ సిస్టర్ క్యాన్సర్ తో మరణించగా విషయం తెలిసిన జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా, సహచర ఉద్యోగులు ఆమె నివాసం కు వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికీ మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ కరీమాబాద్ ఎస్ ఆర్ ఆర్ తోట స్థానిక ప్రజలకు ఎన్నో మెరుగైన వైద్య సేవలు అందించి కరోనా లాంటి కష్టకాలంలో కూడా ముందుండి వైద్యసేవలు అందించి కరోనని జయించి క్యాన్సర్ మహమ్మారి తో పోరాడి తుది శ్వాస విడిచిన అరుణ సిస్టర్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి వేడుకుంటున్నానని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేసినారు, వారి కుటుంబానికి మనో ధైర్యం కలిగించాలని దేవున్ని కోరుకుంటూ మృతురాలు అరుణ ఇద్దరు కూతుర్ల లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, వెంటనే కుటుంబానికి 20 లక్షల ఎక్స్ గ్రేసీయా ప్రకటించాలని, కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కారక్రమంలో జాతీయ ఉపాధ్యక్షులు నూకల అంజి పాల్గొన్నారు.



## పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయ్యాలి

### తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం

తొర్రూర్ సెప్టెంబర్ 12 వాయిస్ టూడే: సభ్యత నమోదు కార్యక్రమం లో భాగం గా ఈ రోజు మరిపెడ కేంద్రం లోని వివిధ పాఠశాలల లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భం గా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జంజిరాల నాగరాజు,గుడిబోయిన గోపికృష్ణ మాట్లాడుతూ.,పెండింగ్ లో ఉన్నటు వంటి డిఏ లను,జిపిఎఫ్ బకాయిల ను,మెడికల్ బిల్లు ల ను,సరెండర్ బిల్లు ల ను వెంటనే విడుదల చేయాలని,అదే విధం గా వివిధ గురుకులా ల లో రెగ్యులర్ వార్డెన్ ల ను నియమించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు జివిలికపల్లి నరహరి, వేముల రమేష్ పాల్గొన్నారు.

## ఆర్ ఎం పీలపై టి ఎస్ ఎం సి దాడులు ఆపాలి

వరంగల్ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 12: జిల్లాలో ఆర్ఎంపి వైద్యులపై టీఎస్ ఎంసి దాడులు ఆపాలంటూ వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని ఖిలా వరంగల్ మండల రెవిన్యూ కార్యాలయం వద్ద ఆర్ఎంపీల తోపాటు స్థానికులు ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా చాలా సంవత్సరాలుగా ఆర్ఎంపీలు గ్రామీణ పట్టణ ప్రాంతాలలో వైద్యం చేస్తూ ప్రజల ఆరోగ్యల కు భరోసా నిస్తూ వారికీ అన్ని వేళల అందుబాటులో ఉంటున్నారని ఆర్ఎంపీ వైద్యులు తెలిపారు. ఆర్ఎంపీలకు గుర్తింపు సర్టిఫికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఆర్ఎంపీ లపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని, జీవో 429 ప్రకారం న్యాయం తమకు చేయాలని ఈ సందర్భంగా కోరారు. అనంతరం ఖిలా వరంగల్ మండల తాసిల్దార్ బండి. నాగేశ్వరరావుకు మెమోరాండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్ఎంపి సంఘం అధ్యక్షులు నరేంద్రుల శ్రీనివాస్, మండల అధ్యక్షులు రామగొని శ్యాం ప్రసాద్ తో పాటు ఆర్ఎంపీలు రమేష్, రాజేంద్రప్రసాద్, మహేందర్, తోట రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.ఆర్ఎంపీలు చేస్తున్న ధర్నాకు బిజెపి నాయకులు పుప్పాల రాజేందర్ తదితరులు సంఘీభావం తెలిపారు.



# బిజెపి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బిజెపి నాయకులు



వరంగల్ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 12 : రాహుల్ గాంధీ అమెరికా లో చేసిన వ్యాఖ్యలకు నిరసనగా జిల్లా బిజెపి నాయకులు గురువారం నాడు రాహుల్ గాంధీ దిష్టి బొమ్మను వరంగల్ చౌరస్తా లో దహనం చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ మాట్లాడుతూ అమెరికా పర్యటనలో భారతదేశ కీర్తి ప్రతిష్టలను, ప్రజాస్వామ్యం పట్ల, భారతదేశ ప్రజలను అవమానించేలా రాహుల్ గాంధీ వ్యాఖ్యలు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని, దేశంపై అక్కస్సుతో అయన విషం చిమ్ముతున్నారని రిజర్వేషన్ల రద్దుకు తెరలేపోతున్నారని, భారత వ్యతిరేక శక్తులు, వ్యక్తులతో రాహుల్ సమావేశం అవడం దుర్మార్గంమని, అప్పుడు నెహ్రూ తర్వాత ఇందిరా ఇప్పుడు రాహుల్ ఎస్సీ ఎస్టీ బీసీల సామాజిక న్యాయానికి తూట్లు పొడిచేందుకు తాను తన పార్టీ సిద్ధమని మరోసారి మైనార్టీ పక్షపాతాన్ని బహిరంగంగా ప్రకటించిన రాహుల్ గాంధీ అని గంట రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

విదేశీ పర్యటనలో రాహు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని ఆయన వ్యాఖ్యలు దేశ ప్రతిష్టను గాయపరిచాయని మండిపడ్డారు. రిజర్వేషన్లు రద్దు చేస్తామని చెప్పడం ద్వారా కాంగ్రెస్ రిజర్వేషన్ వ్యతిరేక వైఖరి బయటపడిందని అన్నారు బిజెపి ఉన్నంతవరకు రిజర్వేషన్లను రద్దు చేయడం గాని దేశభద్రతతో ఎవరైనా చెలగాటమాడటాన్ని అనుమతించదని అన్నారు. రిజర్వేషన్లు కల్పించిన అంబేద్కర్ ను ఓడించిన చరిత్ర కాంగ్రెస్ ది అని అయన అన్నారు. ఇలా హక్కుల కోసం రాహుల్ గాంధీ మాట్లాడటం విడ్డూరంగా ఉందని వ గంట రవికుమార్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కార్యక్రమం ఉద్దేశించి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్, డా వన్నాల వెంకటరమణ లు మాట్లాడాడుతూ రాహుల్ గాంధీ నీ తీవ్రంగా కండిస్తూ మాట్లాడారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శులు బాకం హరిశంకర్, మల్లాడి తిరుపతి రెడ్డి, సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, జల్గం రంజిత్, ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్, ఎర్కుల రఘునారెడ్డి, తాబేటీ వెంకట్, మాచర్ల దీందయాల్, గడ్డల కుమార్ యాదవ్, కార్యదర్శులు గోకే వెంకట్, టేకుమట్ల రేణుక, జడ సతీష్,మేఘరాజ్ సుమన్ ఖత్రి, మోనోర్టీ మోర్చా అధ్యక్షులు సర్దార్ గోవింద్ సింగ్, కిసాన్ మోర్చా అధ్యక్షులు బైరి నాగరాజు, అధికార ప్రతినిధి మాదిరెడ్డి దేవేందర్ రెడ్డి, కుంధురి మహేందర్ రెడ్డి,నాయకులు బండి సాంబయ్య యాదవ్,సోషల్ మీడియా కన్వీనర్ నోముల రతన్, సహకార సంఘాల సెల్ కన్వీనర్ కందుకూరి శ్రీనివాస్,డివిజన్ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## చెక్కపల్లి పెద్దమ్మ గుడిలో సీసీ కెమెరాలు ఏర్పాటు

### నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర వహిస్తాయి
### సీసీ కెమెరాలు ప్రారంభించిన ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి

వాయిస్ టుడే ప్రతినిధి వేములవాడ రూరల్, సెప్టెంబర్ 12: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలోని పెద్దమ్మ ఆలయంలో సీసీ కెమెరాలను ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి ప్రారంభించారు. చెక్కపల్లి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ గుడి లో 7 సీసీ కెమెరా లు ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ప్రతీ గ్రామం లో ముఖ్య స్థలాల వద్ద సీసీ కెమెరా లు ఏర్పాటు చేసుకోవాలని నేరాల నియంత్రణ లో సీసీ కెమెరా లు ప్రముఖ పాత్ర వహిస్తాయి అని, కెమెరా లు ఏర్పాటు చేసి నేర నియంత్రణ లో పోలీస్ శాఖ కి సహకరించాలి అని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వేములవాడ రూలర్ సీఐ శ్రీనివాస్, ఎస్సై మారుతి, ముదిరాజ్ సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## స్టార్ ఇందిరా యూత్ అసోసియేషన్ గణేష్ ఉత్సవాలు

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: గణనాథుడు విశేష పూజలు స్టార్ ఇందిరా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలు ఘనంగా జరిగాయి.యాదగిరిగుట్ట న్యూ గుండ్లపల్లి విఘ్నేశ్వర స్వామి వారికి కాలనీ వాసులు మహిళలు జై బోలో గణేష్ మహా రాజ్ కి జై అంటూ నామస్మరణ చేస్తూ భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంబాల సత్యనారాయణ. గుండ్లపల్లి చంద్ర మౌళి. కంబాల శ్రీనివాస్ బాంధరం వెంకటేష్. గుండ్లపల్లి రాము. కంబాల మహేష్ ముక్కెర్ల వెంకటేశ్. గుండ్లపల్లి కరణ్ తదితరులు పాల్గొన్నారు.



## భగత్ సింగ్ యూత్ న్యూ గుండ్లపల్లిలో ఘనంగా విఘ్నేశ్వర పూజలు

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: భగత్ సింగ్ యూత్ న్యూ గుండ్లపల్లి ఆద్వర్యంలో గణేష్ మండపాన్ని ఏర్పాటు చేశారు.యాదగిరిగుట్ట పరిధి న్యూ గుండ్లపల్లి లో ఘనంగా గణపతి ఉత్సవాలు జరిగాయి..స్థానికులు,మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.విఘ్నేశ్వర దండకం చదువుతూ స్వామికి అష్టోత్తరం,ఆరగింపు హారతి ఇచ్చి నైవేద్యాలు ప్రసాదాలు సమర్పించారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.



## స్టార్ యువసేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలు

### విగ్రహ దాత కోనపురం రాజు

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట:యాదగిరిగుట్ట పరిధిలో స్టార్ యువసేన యూత్ అసోసియేషన్ న్యూ గుండ్లపల్లి ఆధ్వర్యంలో గణేష్ విగ్రహ దాత కోనపురం రాజు ప్రత్యేక పూజలు నైవేద్యాలు ప్రసాదాలు సమర్పించారు.వినాయక మడపాన్ని చూడటానికి భారీ సంఖ్యలో వివిధ కాలనీల నుండి భక్తులు తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో స్టార్ యువసేనయూత్ అసోసియేషన్. అధ్యక్షులు పళ్ళపాటి శ్రీను. కంబాల సత్యం క్యాషియర్ వెలిశాల మహేందర్.తదితరులు పాల్గొన్నారు.



## కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేసిన సిపిఎం నాయకులు

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే సెప్టెంబర్ 12) సుజాతనగర్ మండల కేంద్రంలో గత 2 సవంత్సరాల క్రితం ఎంతో ఆర్భాటంగా ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ పట్టుమని పది రోజులు అయిన వెలగకుండా మండల కేంద్రాన్ని చీకటి కేంద్రంగా మార్చిన అధికారులు తీరును నిరసిస్తూ మండల కేంద్రంలో సుజాతనగర్ ప్రజలు వ్యాపారస్థులు, కోవొత్తులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి వీర్ల రమేశ్ మాట్లాడుతూ గత సవత్సర కాలం నుండి సెంట్రల్ లైటింగ్ వెలగకపోవడం వలన సెంటర్ లో ప్రమాదాలు బాగా జరుగుతున్నాయి అని, పాదచారులు, వాహనదారులు వ్యాపార సముదాయాలు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని అనేక పర్యాయాలు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా వారు నిర్లక్ష్యం వ్యహరించి అట్టి సమస్యని చిన్న చూపుతో చూస్తున్నారు అని వాపోయారు.ఇట్టి సమస్యను అధికారులు తక్షణమే పరిష్కరించి లైటింగ్ ని పునరుద్ధ%శీ%చాలని మండల ప్రజలు కోరారు. ఈ కార్యక్రమంలో నర్రా శివరామకృష్ణ, గండమాల భాస్కర్, కొండే కృష్ణ,నల్లగోపు పుల్లయ్య,సిరిగిరి మురళి, సట్టు తిరుపల్,శ్రీధర్ రాజు,కట్టా భాను, ఆర్. కె , చింతల శ్రీను,రాసల హనుమంతరావు,చింతలపూడి సాయి కుమార్,వీర్ల ముత్తయ్య, కుంచం శ్రీను, మద్దెల ప్రసాద్,తమ్మిశెట్టి వెంకయ్య,గరుగుల కిషోర్, మందా దేవదాస్ పాల్గొన్నారు.

## విఘ్నేశ్వర స్వామి పూజలు చేసిన ఎమ్మెల్యే ఐలయ్య



వాయిస్ టుడే/ యాదగిరిగుట్ట: శ్రీరామ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. యాదరిగుట్ట శ్రీరామ్ నగర్ లో లంబోదరుడు విశేష పూజలు చేసిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## విద్యార్థుల సౌకర్యార్థం బ్లూ స్టార్ వాటర్ డిస్పెన్సర్




భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే సెప్టెంబర్ 12: గురువారం తెలంగాణా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్, విద్యానగర్ కాలనీ వారి ఆధ్వర్యంలో సభ్యులు దండమూడి రవీంద్ర వారి తల్లిదండ్రులు సీతారామయ్య, సుశీలవర్ధని జ్ఞాపకార్థం సుజాతనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల త్రాగునీరు సౌకర్యార్థం ఎనిమిది వేల రూపాయల విలువైన బ్లూ స్టార్ వాటర్ డిస్పెన్సర్ ను బహుమతి గా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ రవిప్రతాప్ మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ రిటైర్మెంట్ తర్వాత ఖాళీ గా లేకుండా ఒక సంఘం ఏర్పాటు చేసి సేవలు అందించిడం చాలా మంచి కార్యక్రమం అని వారు సమాజానికి ఒక కిరీటం లాంటి వారని కొని యాడారు అలాగే తనకు కూడా రిటైర్మెంట్ త్వరలో ఉందని వారు కూడా సేవా కార్యక్రమాలు చేయటానికి సీనియర్ సిటిజన్స్ ద్వారా ఒక రూట్ లభించింది అని తెలిపారు. అధ్యక్షులు కొల్లు నాగేశ్వరరావు మాట్లాడుతూ మేము నలుగురైదుగురం ఈ పాఠశాలలో పూర్వ విద్యార్థులుగా ఉన్నామని గతంలో కూడా విద్యార్థులకు మంచినీరు కోసం లక్షన్నర రూపాయలు ఖర్చు చేసి మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసామని అని, అలాగే పలు దఫాలుగా టీచర్లు కోసం పదకొండు క్లాస్ రూంల లో టేబుల్స్, కుర్చీలు, విద్యార్థులు కూర్చోవటానికి కార్పెట్లు,20 లీటర్ల వాటర్ కాన్లు ఏర్పాటు చేసామని తెలిపారు. సెక్రటరీ సురేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్ది సమాజానికి అందించే గౌరవం టీచర్లుకే లభిస్తుంది అని అందుకే టీచర్లను ఎవ్వరూ ఎప్పటికీ మర్చిపోరని అన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ రాఘవరావు మాట్లాడుతూ విద్యార్థులకు తల్లిదండ్రులు తర్వాత అంతటి బాధ్యత ఉపాధ్యాయులదే అని అభిప్రాయపడ్డారు చివరగా ఇటీవల పదవీ విరమణ చేసిన పాఠశాల హెడ్మాస్టర్ సిహెచ్ వీరభద్రం ని సీనియర్ సిటిజన్స్ శాలువా తో సత్కరించి బొకే అందజేశారు అలాగే దండమూడి రవీంద్ర ని కూడా పాఠశాల ఉపాధ్యాయులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు సోమశేఖర్ రావు, మైనేని నాగేశ్వరరావు,శివ రామక్రిష్ణ, నజీర్, కామేశ్వరరావు, ధర్మారావు, పాండురంగారావు, తిరుపతి రెడ్డి,పివి రాజు, టీచర్లు హరిప్రసాద్, వాణి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి & ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కృషితో కోదాడలో జిల్లా నైపుణ్యాభివృద్ధి కేంద్రం కోసం నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ రూ.10 కోట్లు మంజూరు

ఏ అభివృద్ధి చెందిన దేశానికైనా వెన్నెముక నైపుణ్యం కలిగిన మానవ వనరులే. ఒక వ్యక్తి యొక్క నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి, ఒక నిర్దిష్ట రంగానికి అవసరమైన అంతర్నిర్మిత నైపుణ్యాలను పెంపొందించగల మరియు సంబంధిత పరిశ్రమ యొక్క డిమాండ్‌లను తీర్చడానికి వాటిని సరిపోల్చగల నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు అవసరం. భారతదేశంలో వ్యవసాయం ప్రధాన రంగం తరువాత నిర్మాణ రంగంలో నైపుణ్యం కలిగిన శ్రామికశక్తిని కనుగొనడంలో చాలా కొరత ఉంది. నిర్దిష్ట రాష్ట్రం లేదా దేశం యొక్క అభివృద్ధిని దాని మౌలిక సదుపాయాల ద్వారా కొలుస్తారు. నిర్మాణ పరిశ్రమ నాణ్యత మరియు ఉత్పాదకతను పెంపొందించడాన్ని దృష్టిలో ఉంచుకుని 1998లో NAC స్థాపించబడింది. అప్పటి నుండి 5 లక్షలకు పైగా మానవ సిబ్బందికి నైపుణ్య శిక్షణలు అందించబడ్డాయి, తరువాత లాభదాయకమైన జీవనోపాధిని పొందడం ద్వారా రాష్ట్రానికి అగ్రగామిగా నిలిచేందుకు సహాయపడింది. అవస్థాపన అభివృద్ధిలో కానీ నిరుద్యోగ యువత తమ కలలను సాకారం చేసుకునేందుకు తోడ్పాటు అందించడం.

వ్యవస్థీకృత నిర్మాణాత్మక స్వల్పకాలిక శిక్షణా కార్యక్రమాల ద్వారా నైపుణ్యాలను అప్‌గ్రేడ్ చేయడం ద్వారా ఎక్కువ విద్యార్హతలు లేకుండా మెరుగైన జీతం ప్యాకేజీలతో మెరుగైన జీవనోపాధి అవకాశాలను పొందడానికి నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి కేంద్రం సహాయం చేస్తుంది. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ల వల్ల స్కూల్ డ్రాపౌట్ మరియు కాలేజ్ డ్రాపౌట్ కూడా మంచి అర్హతలు ఉన్న



విద్యావంతుడితో సమానంగా మంచి ప్యాకేజీలను సంపాదించగల స్థితిలో ఉన్నారు. శిక్షణ మరియు అభివృద్ధి కార్యక్రమాలు మెరుగైన ఉపాధికి మార్గం చూపుతాయి. మీరు సంబంధిత శిక్షణా తరగతులను తీసుకున్నప్పుడు, మీరు అభ్యర్థిగా మరింత విలువైనవారు అవుతారు.

- ✦ స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ మెరుగైన ఉద్యోగ అవకాశాలకు మార్గం చూపుతుంది
- ✦ నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంలో సహాయపడుతుంది మరియు కుటుంబానికి ఆర్థిక సహాయం చేస్తుంది.
- ✦ ఒక వ్యక్తిని సమాజంలో మరింత నమ్మకంగా మరియు బాధ్యతాయుతంగా చేస్తుంది.
- ✦ కుటుంబాన్ని సెటప్ చేయడానికి వ్యక్తికి సహాయం చేస్తుంది
- ✦ తాజా పరిశ్రమ ట్రెండ్‌లతో మిమ్మల్ని మీరు అప్‌డేట్ చేసుకోండి
- ✦ మెరుగైన ఉద్యోగ ప్రమోషన్‌లకు అర్హత పొందండి
- ✦ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లు ఉద్యోగ సంతృప్తి & నైతికతను పెంపొందించడంలో సహాయపడతాయి.

స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్‌లను ఎంచుకోవడానికి అవసరమైన యువతకు అందుబాటులో ఉండేలా నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లా కేంద్రాలను కలిగి ఉంది. మంచి ఆశయాలతో కూడిన విశాలమైన సువిశాలమైన కేంద్రాలు, నిర్మాణ రంగంలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలలో నమోదు చేసుకోవడానికి ఎక్కువ మంది యువతను ఆకర్షిస్తాయని గుర్తించబడింది.

పై దృష్ట్యా, కోదాడలో జిల్లా నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని మంజూరు చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి %డ% ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎ.రేవంత్ రెడ్డిని కోరారు. అందువల్ల, కోదాడలో జిల్లా నైపుణ్యాభివృద్ధి కేంద్రం నిర్మాణానికి రూ.10 కోట్ల మొత్తానికి ప్రభుత్వం జిఓ నెం.731, డిటి.10-09-2024 ప్రకారం పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. ఆర్అండ్‌బీ శాఖ నిర్మాణ పనులు చేపడుతుందనీ సయ్యద్ తారిఖ్ అన్వర్, అడిషనల్ ఓ ఎస్ డి, నీటిపారుదల & సివిడి మంత్రి, ఆహారం & పౌర సరఫరాలు తెలిపారు.

# జాతీయ విపత్తుగా ప్రకటించాలి

**కేంద్రం తక్షణమే రూ.10వేల కోట్లు విడుదల చేయాలి**

**ప్రస్తుత ధరలకు అనుగుణంగా పరిహారం ఇవ్వాలి**

**దెబ్బతిన్న పంటలకు, రూ.30 వేలు, ఇళ్లకు రూ.50 వేలు చెల్లించాలి. - రైతులను, ప్రజలను అన్ని విధాలుగా ఆదుకోవాలి**

**కలెక్టరేట్ ధర్నాలో కూనంనేని**

**జిల్లా నలు మూలల నుండి కదలివచ్చిన సిపిఐ శ్రేణులు**




భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : రెండు రోజుల క్రితం వచ్చిన వర్షాలకు పెద్ద ఎత్తున వరదలు వచ్చాయని, ఆ వరదల ధాటికి రాష్ట్ర వ్యాప్తంగా భారీ నష్టం వాటిల్లిందని ప్రధానంగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో కనీవిని ఎరుగని నష్టం జరిగిందని, ఈ విపత్కర పరిస్థితిని కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ ముందు సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిధిగా హాజరైన కూనంనేని మాట్లాడారు. వర్షాలు, వరదల కారణంగా ఎంతో ఇబ్బంది ఎదురైందని, ఈ ప్రకృతి విపత్తుకు గురైన ప్రజలను ఆదుకునేందుకు కేంద్రం తక్షణమే రూ.10 వేల కోట్లను విడుదలచేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సి సహాయం చేస్తూనే ఉందని, నష్టాన్ని ప్రాథమికంగా అంచనా వేసినప్పుడు రూ.5644 కోట్లుగా తేలిందని, ఆ తర్వాత క్షేత్రస్థాయి పర్యటన లెక్కల ప్రకారం నష్టం రూ.6 వేల కోట్లుగా తేలిందని చెప్పారు. ఈ మొత్తాన్ని కేంద్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా ఖమ్మం జిల్లాలో మానేరు, మున్నేరు కారణంగా వేలాది ఇళ్లు నేలమట్టమయ్యాయని, ప్రజలు చాలా మంది కట్టుబట్టలతో మిగిలారని, చెప్పారు. తినేందుకు ఆహారం, తాగేందుకు మంచినీరు లేని పరిస్థితిని అక్కడి ప్రజలు ఎదుర్కొన్నారని, ఏళ్ల తరబడి కట్టుకున్న వారి సొదాలు కళ్లముందే నీటిలో కొట్టుకుపోతుంటే నిశ్చేష్టులై ప్రాణాలు కాపాడుకునేందుకు పరుగులు తీశారని, ఆఖరికి ఓ కుటంబానికి చెందిన భార్య, భర్త నీటి ప్రవాహంలో కొట్టుకుపోగా, పిల్లలు మాత్రమే మిగిలారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక భద్రాద్రి జిల్లాలో కిన్నెరసాని ప్రభావంతో పాల్వంచ మండల పరిధిలోని పలు గ్రామాలు నీట మునిగాయని, ఇల్లు, గొడ్డు, గోదా, కొట్టుకుపోయాయని చెప్పారు. అసలే పేద ప్రజలు కావడంతో ఇప్పుడు వారి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రైతులు వేసిన పంటలు కూడా దెబ్బతిన్నాయని, రోడ్లు, కల్వర్టులు కొట్టుకుపోయాయని, రాకపోకలు నిలిచి పోయాయని చెప్పారు. సిపిఐ ఆధ్వర్యంలో వారిని తక్షణమే ఆదుకునేందుకు నిత్యవసరాలు పంపిణీ చేసినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఎకరా పంట నష్టానికి రూ.10 వేలు, ఇళ్ల నష్టానికి రూ.16500 ఇస్తోందని, ప్రస్తుత ధరల ప్రకారం పరిహారం అందించాలని, కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసి ఎకరాకు రూ.30వేలు, ఇళ్లకు రూ.50 వేలు ఇవ్వాలని, వరదల్లో చిక్కుకుని ప్రాణాలు కోల్పోయిన వారికి రూ.10 లక్షల నష్ట పరిహారాన్ని ఇవ్వాలన్నారు. బాధితలును పరామర్శించేదుకు వచ్చిన కేంద్రమంత్రుల బృంధంగా కంటితుడుపు చర్యగా పర్యటన సాగించాలని, బాధితులకు స్పష్టమైన హామీ ఇవ్వలేదని మండిపడ్డారు. ఏ మేరకు నష్టం జరిగింది.. ఏ స్థాయిలో ఆదుకోవాలో కూడా కేంద్రానికి స్పష్టమైన అవగాహనబిలేదని, బారెడు మాటలు మాట్లేడే కిషన్ రెడ్డి బాధ్యతను విస్మరించారని ఏద్దేవా చేశారు. వానా కాలానికి ముందుగానే బలహీనంగా ఉన్న రోడ్లు, భవనాల విషయంలో ముందస్తుగానే ప్రభుత్వం మేల్కొని వాటికి మర్మత్తులు చేయడం, అవసరమైతే తొలగించి కొత్తవాటి ఏర్పాటుకు పూనుకోవాలని చెప్పారు. ఈ వర్షాలు, వరదల వల్ల అనేక ప్రాంతాల్లో రోడ్లు, కల్వర్టులు, చెరువులు, కుంటలు దెబ్బతిన్నాయని తక్షణమే వాటికి శాశ్వత మరమ్మత్తులు చేయాలని, ఇళ్లు కోల్పోయిన వారికి పక్కా గృహాలు మంజూరీ చేయాలని, కిన్నెరసాని పరివాహక ప్రాంత ప్రజలకు వరదల నుండి శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. పెరిగిన నిత్యవసర ధరను తగ్గించాలని, అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని, జనాభా లెక్కలను, కులగణనను వెంటనే చేపట్టాలని, దరఖాస్తు దారులందరికీ సంక్షేమ పథకాలు మంజూరీ చేయాలని అన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అదనపు కలెక్టర్ వేణుగోపాల్రావు కు సిపిఐ ప్రతినిధి బృంధం అందజేసింది. ఈ ధర్నాకు జిల్లా నలుమూలల నుండి వేలాది మంది కార్యకర్తలు, సానుభూతి పరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ముందు అరుణ వర్ణమైంది. మండుటెండలో ఎర్రజెండాలు రెపరెపలాడాయి. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాధం, కల్లూరి వెంకటేశ్వరరావు, సరెడ్డి పుల్లారెడ్డి, కే సారయ్య, నరాటి ప్రసాద్, చంద్రగిరి శ్రీనివాస్, మున్నా లక్ష్మీ కుమారి, ఎసిడి సలీం, రేసు ఎల్లయ్య, సలిగంటి శ్రీనివాస్, ఏపూరి బ్రహ్మం, దేవరకొండ శంకర్, మండలాల, పట్టణాల కార్యదర్శులు వాసిరెడ్డి మురళీ, వీశంశెట్టి పూర్ణచంద్రరావు, గుండెపిన్ని వెంకటేశ్వరరావు, భూక్యా ధస్రు, గుగులోత్ రామ్ చందర్, జీ రామకృష్ణ, ధర్మ, డి సుధాకర్, వాగబోయిన రమేష్, బొర్రాకేశవులు, యూసఫ్, ప్రజా సంఘాల జిల్లా బాధ్యులు కంచర్ల జమలయ్య, రత్నకుమారి, చిరుమామిళ్ల వెంకటేశ్వరరావు, వట్టికొండ మల్లిఖార్జున రావు, ఉప్పుశెట్టి రాహుల్, బండి నాగేశ్వరరావు, నాగుల్ మీరా, భూక్యా శ్రీనివాస్, పేరాల శ్రీను, జక్కుల రాములు, కోమారి హనుమంతరావు, యాల్లవుల ఉపేందర్,కళ్లెం పూర్ణ చందర్, బైకానీ కృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కందుల దుర్గేష్ దేవరపల్లి మృతుల కుటుంబాలకు 5 లక్షల ఆర్ధిక సహాయం

**దేవరపల్లి రోడ్డు ప్రమాదంలో రోజువారి కూలీలు 7 గురు మరణించడం బాధాకరం..**

**బెంగళూరు నుంచి హుటా హూటీన నియోజకవర్గానికి చేరుకున్న మంత్రి..**

**కలెక్టరు ప్రశాంతి తో కలిసి బాధిత కుటుంబసభ్యులను పరామర్శించిన మంత్రి..**



నిడదవోలు, సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే): నిడదవోలు మండలం చిలకావారిపాకలు వద్ద మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఏడుగురు వలస కూలీల కుటుంబాలను మంత్రి కందుల దుర్గేష్, కలెక్టర్ పి ప్రశాంతి తో పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రకటించిన 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో ఏడుగురు వలస కూలీలు మృతి చెందటం బాధాకరమని అన్నారు. కూలీల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గాయపడిన వారికి అందుతున్న వైద్య సేవలపై మంత్రి దుర్గేష్ ఆరా తీశారు. మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. జీడిపిక్కల లోడ్?తో లారీ వెళుతుండగా అర్ధరాత్రి ఈ ప్రమాదం జరిగిందని, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ప్రభుత్వం తరపున ప్రతి కుటుంబానికి 5 లక్షలు చొప్పున చెక్కులను అందచేశారు. ప్రమాద వార్త తెలిసి బెంగళూరు నుంచి మంత్రి హుటాహుటిన నిడదవోలు చేరుకున్నారు.

## పేకాట స్థావరంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ మరియు గజ్వేల్ పోలీసుల దాడి

వాయిస్ టుడే సెప్టెంబర్ 12 ( సిద్దిపేట జిల్లా ప్రతినిధి ) గజ్వేల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సంగుపల్లి గ్రామ శివారులో ఉన్న కుర్మ సంఘం బిల్డింగులో కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం పై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, గజ్వేల్ పోలీసులు సంయుక్తంగా వెళ్లి రైడ్ చేసి ల05 మంది వ్యక్తులు కలసి పేకాడుతుండగా అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 5,100/- వేల రూపాయలు, 05 మొబైల్ ఫోన్లు, స్వాధీనం చేసుకున్నారు. గజ్వేల్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.

ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణాలలో ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.



## పాల్వంచ టౌన్ ఎస్సైగా నూతన బాధ్యతలు చేపట్టిన సుమన్




భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే సెప్టెంబర్ 12: మర్యాదపూర్వ కలిసి శు భాకాంక్షలు తెలియజేసిన సామాజిక సేవా కార్యకర్త శ్రీ మోక్ష వేంకటేశ్వర స్వామి దేవస్థానం ఆలయ కమిటీ అధ్యక్షులు జి ఎస్ ఎస్ రాష్ట్ర యువజన నాయకులు ఆర్కె ప్రశాంత్ ఎస్సై కు అభినందనలు తెలియజేశారు. పాల్వంచ పట్టణంలో గంజాయి మత్తు పదార్థాలను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని, సమాజం పట్ల చదువుకునే విద్యార్థులు ప్రవర్తన వాల్లన చెడు వ్యసనాలకు బానిస కాకుండ, అసాంఘిక కార్యక్రమలకు లోనవ్వకుండా స్కూలు, కాలేజీల్లో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో కలిసి అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని, రక్షణ భటుడు అంటే రాక్షసుడు కాదని, ప్రతి ఒక్కరిని రక్షించే ఒక రక్షణ సైనికుడిలా ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థకు నాంది పలకాలని ప్రతి సమస్యకు న్యాయం చేయాలని మానవత్వం దృక్పథంతో సామాజిక సేవా కార్యక్రమాలు కూడా ముందుండాలని పాల్వంచ టౌన్ ఎస్ఐ సుమన్ ని కోరడం జరిగింది, సానుకూలంగా స్పందించి తప్పకుండా నా సహాయ శక్తుల వరకు లాండ్ ఆర్డర్ ప్రాబ్లం తలెత్తుకోకుండ పాల్వంచ పట్టణ ప్రజల రక్షణ కోసం నా విధి నిర్వహణని నిర్వహిస్తానని తెలియజేశారు.



## సమన్వయంతో అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

**సీనియర్ సిటిజన్స్ కోసం డే కేర్ సెంటర్‌ను ప్రారంభించాలి**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: జిల్లా వ్యాప్తంగ జిల్లా పరిషత్, మండల పరిషత్ లలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి అధికారులు సమన్వయంతో సకాలంలో పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. గురువారం హనుమకొండలోని జిల్లా పరిషత్ హాలులో వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి ఎంపీడీవోలు, సూపరింటెండెంట్లు, జిల్లా పరిషత్ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 58 అభివృద్ధి పనులకు సంబంధించి 1.31 కోట్ల రూపాయల నిధులను కేటాయించినట్లు తెలిపారు. తాగునీరు, పారిశుధ్య నిర్వహణలో ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా పరిషత్, మండల పరిషత్ లకు అదనపు వనరులు సమకూర్చుకోవడానికి ఉన్న మార్గాలను ఆలోచించాలని అన్నారు. జిల్లా పరిషత్ ఆవరణలో ఉన్న భవనానికి మరమ్మతులు చేయించి సీనియర్ సిటిజన్స్ కోసం డే కేర్ సెంటర్ ను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. మండల, జిల్లా పరిషత్తులలో ఆయా అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలతో పాటు జిల్లా పరిషత్ కు, మండలాలకు సంబంధిత సాధారణ నిధుల గురించిన వివరాలను, అధికారులు, సిబ్బందికి సంబంధించిన జిపిఎఫ్ వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో విద్యాలత, డిప్యూటీ సీఈవో రవి, ఎంపీడీవోలు, సూపరింటెండెంట్లు, జిల్లా పరిషత్ అధికారులు పాల్గొన్నారు.



## దొంగతనం కేసులో నలుగురు అరెస్ట్

**13 లక్షలు విలువైన వెండి, బంగారు నగలు స్వాధీనం**

ఏలూరు, సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి) ఏలూరు, పెదపాడు, నూజివీడు పోలీస్ స్టేషన్లో పరిధిలో జరిగిన దొంగతనాల కు సంబంధించి నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ కే ప్రతాప్ శివ కిషోర్ వెల్లడించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో గురువారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏలూరు జిల్లాలో పెదపాడు,ఏలూరు వన్ టౌన్ నూజివీడు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఇంటి దొంగతనం నేరాలలో ముగ్గురు వ్యక్తులను, అలాగే ఏలూరు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళ మెడలో గొలుసు దొంగతనం చేసిన కేసు లో మరొకరిని అరెస్టు చేసినట్లు చెప్పారు. వీరి వద్ద నుంచి 13 లక్షల ఇరవై ఎనిమిది వేల రూపాయలు విలువైన 115 గ్రాముల బంగారం, 4 కేజీ ల 756 గ్రాముల వెండి, రెండు ద్విచక్ర చక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు.

పై కేసుల్లో విజయవాడకు చెందిన వెంకటరెడ్డి, నూజివీడు మండలానికి చెందిన వెంకటరెడ్డి, విజయవాడకు చెందిన షేక్ అల్లా బక్షు, ఏలూరు కు చెందిన సూర్యకుమార్ లను అరెస్టు చేశామన్నారు. కేసు దర్యాప్తులో ప్రతిభ కనపరిచిన ఏలూరు సిసిఎస్ ఇన్స్పెక్టర్ సిహెచ్ మురలీకృష్ణ, పెదవేగి ఇన్స్పెక్టర్ నబీ, పెదపాడు ఎస్ఐ శుభ శేఖర్, ఏలూరు వన్ టౌన్ ఎస్ఐ మదీనా భాష, సి.సి.యస్, ఎస్ఐ చంద్రశేఖర్ మరియు అధికారులను జిల్లా ఎస్పీ అభినందించారు. ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ ప్రజలు వేరే ఊరు వెళ్ళే సమయాలలో దగ్గరలోని పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని దీంతో పోలీసులు ఆయా గృహాలను లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం ద్వారా పర్యవేక్షణ చేస్తారని ఎస్పీ పేర్కొన్నారు.ఏలూరు జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు ద్వారా సీసీటీవీ లను కంట్రోల్ రూమ్ కు లాగిన్ చేసే విధానం అవలంబిస్తున్నట్లు తెలిపారు.గృహాల వద్ద లేదా అపార్ట్మెంట్ ల వద్ద సీసీటీవీ లను ఏర్పాటు చేసుకునేవారు పోలీసు వారికి తెలియజేసిన పోలీసులు సమన్వయం చేస్తూ ఎలాంటి సీసీటీవీ లను అమర్చ కోవాలి అనే విషయాలపై అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు. దొంగతనాల నివారణ కోసం పోలీసుల కు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## ఇదేం ప్రజాస్వామ్యం.... ఇదేం ప్రజా పాలన...

**బిఆర్ఎస్ పార్టీ నాయకులు దాచారం కనకయ్య**




వాయిస్ టుడే సెప్టెంబర్ 12 ( సిద్దిపేట జిల్లా ప్రతినిధి) గజ్వేల్ జగదేవ్పూర్ ఇదేం ప్రజాస్వామ్యం, ఇదేం ప్రజాపాలన, ఇదేం ఇందిరమ్మ రాజ్యం అని టిఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు దాచారం కనకయ్య అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కౌశిక్ రెడ్డి నివాసం పైన శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అనుచరులు కాంగ్రెస్ గుండాలు దాడి చేయడం సిగ్గుచేటు అని పేర్కొన్నారు. మా పార్టీ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ లోకి చేర్చుకోవడంతో పాటు, ఉసిగొల్పి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలపై దాడులు చేయించడం దుర్మార్గమైన చర్య. కాంగ్రెస్ పార్టీ విద్రోహ, వికృత, అప్రజాస్వామిక వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రోద్బలంతో జరిగిన దాడి ఇది. రేవంత్ రెడ్డి వెంటనే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి క్షమాపణ చెప్పాలని అన్నారు.

రాళ్లు, గుడ్లు, టమాటాలతో మా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మీద ఎమ్మెల్యే అరికపూడి గాంధీ మంది మార్బలంతో వెళ్లి దాడి చేయడం హేయమైన చర్య. పక్కా ప్రణాళికతోనే ఈ దాడి జరిగిందన్నది సుస్పష్టం. ఇంటి మీదకు వస్తామని ప్రెస్ మీట్ లో ప్రకటించి, అనుచరులతో దాడి చేసినప్పటికీ నిలువరించడంలో ప్రభుత్వం, పోలీసు వ్యవస్థ తీవ్రంగా విఫలమైంది. పట్టపగలు ప్రజాప్రతినిధి మీద జరిగిన ఈ దాడికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి. దాడి చేసిన గాంధీని, అతని అనుచరులను వెంటనే అరెస్టు చేయాలి. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి పూర్తి భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.పట్టపగలు రచ ప్రతినిధి మీద జరిగిన ఈ దాడికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని పేర్కొన్నారు.



## ఎర్రవల్లి గ్రామం తెలంగాణ రాష్టానికే ఆదర్శం

**మట్టి గణపతితో స్ఫూర్తినిచ్చిన హనుమాన్ భక్త మండలి**

**50 వసంతాలు పూర్తి చేసుకున్న ఏకైక గ్రామం**

**నాటి నుండి నేటి వరకు ఆగని భజనలు, కీర్తనలు**

**ఆ గ్రామంలోని ప్రతి వ్యక్తి భగవంతుని సేవకు పాత్రుడే**

**ఘనంగా సన్మానించిన సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు**

వాయిస్ టుడే సెప్టెంబర్ 12 ( సిద్దిపేట జిల్లా ప్రతినిధి ) భగవంతుని పేరు చెపితే చాలు ఆ గ్రామంలో ప్రతి భక్తుడు కూడా భక్తితో పరవశిస్తారు. అందుకే అ గ్రామం గణపతి ప్రతిష్టించడంలో 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్నది. ఈ విషయం తెలుసుకున్న సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని శ్రీరామకోటి ధార్మిక సేవా సంస్థ ఎర్రవల్లి హనుమాన్ భక్త మండలి వారిని శాలువా కప్పి సీతారాముల చిత్ర పఠాన్ని అందజేశారు సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ భగవంతుని సేవలో తరించే భాగ్యం అందరికీ రాదన్నారు. 50 సంవత్సరాలనుండి గణపతిని ప్రతిష్టించారంటే వీరి భక్తి అమోగం అన్నారు తెలంగాణ రాష్ట్రానికే ఆదర్శం ఎర్రవల్లి గ్రామం అన్నారు. గణపతి నవరాత్రులే కాకుండ ప్రతిరోజూ నామ సంకీర్తనలో పాల్గొనడం ఈ గ్రామం విశిష్టత అని కొనియాడారు. అనంతరం భక్తులు రామకోటి రామరాజును ఘనంగా సన్మానించారు. మట్టి గణపతుల గురించి ప్రోత్సహించడం అయన రామభక్తికి నిదర్శనం అన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో పోషక ఆహారం మాసం



వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: గర్భిణీలు పోషక ఆహారం తీసుకోవాలని సూచిస్తూ.. యాదగిరిగుట్ట లో అంగన్వాడి కేంద్రంలో పోషక ఆహారం మాసం కార్యక్రమం నిర్వహించారు. బరువు తక్కువగా ఉన్న చిన్నారులను యాదగిరిగుట్ట పీ హెచ్ సీ కేంద్రం కు తీసుకువెళ్ళి డాక్టర్ చే ఆరోగ్య పరీక్షలు చేయించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జంగమ్మా,అంగన్వాడి టీచర్లు ఎం రమాదేవి,కే శోభారాణి, ఎన్ అనురాధ, పి శోభ తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయండి: కలెక్టర్

### అధికారులతో కలిసి నిమజ్జనం ఏర్పాట్ల పరిశీలన

వాయిస్ టూడే, హనుమకొండ జిల్లా: గణేష్ నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆదేశించారు. గురువారం గణేష్ నిమజ్జన ప్రదేశాలైన కాజీపేట పరిధిలోని బంధం చెరువు, హనుమకొండ లోని సిద్దేశ్వర గుండం, హసన్ పర్తి లోని పెద్ద చెరువులను వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేల తో కలిసి కలెక్టర్ నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ నిమజ్జన ప్రదేశాలలో విద్యుత్తు దీపాలను, బారికేడ్ లను ఏర్పాటు చేయాలని.. క్రేన్లు, విగ్రహాల నిమజ్జనానికి సరిపోను తెప్పలను సిద్ధంగా ఉంచాలని మరియు వాహనాల రాకపోకలకు పకడ్బందీగా ఏర్పాట్లను పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అధికారులు సమన్వయంతో నిమజ్జన ప్రాంతాలలో ఏర్పాట్లను పూర్తి చేసి విధులను నిర్వర్తించాలన్నారు. నిమజ్జన ప్రదేశాలలో తగిన బందోబస్తు ను ఏర్పాటు చేయాలన్నారు. ఈ పర్యవేక్షణలో కార్పొరేటర్ మానస రాంప్రసాద్, డిసిపి సలీమా, హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, కాజీపేట తహసీల్దార్ బావుసింగ్, ఏసిపి తిరుమల్, కాజీపేట సిఐ మహేందర్ రెడ్డి, డాక్టర్ పసునూరి జెరుసా ప్రసన్న, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## కాజీటేట శ్వేతార్కలో జరిగిన పవమాన హెూమం

### జ్యేష్టాదేవి పూజలో భాగంగా రెండవ రోజు వేడుక

### దర్శించుకున్న ఎమ్మెల్యే నాయిని..

వాయిస్ టుడే, కాజీపేట: కాజీపేట స్వయంభు శ్రీ శ్వేతార్కమూలగణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో జరుపబడుతున్న 2024 నవరాత్రోత్సవ, కల్యాణోత్సవ వేడుకలలో భాగంగా గురువారం జేష్టాదేవి కి రెండవ రోజున ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారికి దశ సహస్ర గాజులతో పూజలు జరిపారు. ముందుగా వేద పండితులు అనంత ఆచార్యులు మల్లికార్జున శర్మ మహేష్ శర్మలు ఆలయంలో ఉన్నటువంటి యాగశాలలో పవమాన హెూమాన్ని ఘనంగా జరిపారు. పవమాన హెూమం నిర్వహించడం వల్ల పూర్వజన్మ వాసనల వల్ల కలిగేటువంటి కర్మఫలం నివారించుకోవడమే కాకుండా ఇహ జన్మలో సకల పాపాలు నశిస్తాయని, సమస్త పుణ్యఫలం లభిస్తుందని, దేవాలయ వైదిక కార్యక్రమ నిర్వాహకులు ఐనవోలు రాధాకృష్ణశర్మ భక్తులను ఉద్దేశించి చెప్పారు. ఈ సందర్భంగా జరిపిన వేడుకలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని హెూమాన్ని నిర్వహించుకున్నారు. తదుపరి భక్తులు మంగళ గీతాలతో జేష్టా లక్ష్మి దేవిని అర్చించారు. ఈ వేడుకలో దేవాలయ భక్తులతో పాటు కార్యకర్తలు దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు. రేపు పగలు 11 గంటలకు దేవాలయంలో సామూహిక కుంకుమార్చనలు జరుపబడతాయని నిర్వాహకులు తెలియజేశారు.

### దర్శించుకున్న ఎమ్మెల్యే నాయిని..

స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో నేడు వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దేవాలయానికి విచ్చేశారు. దేవాలయ మర్యాదలతో దేవాలయ అర్చకులు పూర్ణ కలశం తో మంత్రోచ్ఛారణతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దేవాలయ వైదిక కార్యక్రమ నిర్వాహకులు అయినవోలు రాధాకృష్ణశర్మ, దేవాలయ పరిపాలన నిర్వహకులు అయినవోలు సాయికృష్ణ శర్మ మరియు కులకర్ణి మహేశ్వర శర్మ, గాజవాడ అనంత ఆచార్యులు మల్లికార్జున శర్మ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## శివసేవ యూత్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం

వాయిస్ టుడే సెప్టెంబర్ 12( సిద్దిపేట జిల్లా ప్రతినిధి): పుల్లూరు గ్రామం వినాయక చవితి మొదలుకొని నిర్వహిస్తున్న గణపతి నవరాత్ర ఉత్సవంలో భాగంగా సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని పుల్లూరు గ్రామంలో గణపతులు మండపాల్లో ఘనంగా పూజలు అందుకుంటున్నారు . పూజా కార్యక్రమంలో స్త్రీలు పాల్గొని గణపయ్యకు మంగళారతులు పువ్వులు, కొబ్బరికాయలు నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# చర్ల ప్రభుత్వ హాస్పిటల్లో వైద్యులను నియమించాలి: సిపిఎం డిమాండ్



చర్ల మండల భద్రాచలం, సెప్టెంబర్ 12 ( వాయిస్ టు డే ) కేంద్రంలోని 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో అవసరమైన వైద్యులను, సిబ్బందిని వెంటనే నియమించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఆ పార్టీ మండల కమిటీ సమావేశం కారం నరేష్ అధ్యక్షతన బిఎస్ రామయ్య భవన్లో గురువారం జరిగింది. ఈ సమావేశంలో మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సిపిఎం పోరాటాల వల్ల మంజూర అయిందని ఈ హాస్పిటల్ నందు ముగ్గురు ఎంబిబిఎస్ డాక్టర్లు, ఒక గైనకాలజిస్ట్, ఒక పిల్లల వైద్యులు, మరియు ఎనస్తీషియా డాక్టర్ తో పాటు సుమారు 40 మంది వరకు వివిధ విభాగాల వైద్య సిబ్బంది అవసరం ఉన్నప్పటికీ కేవలం ఒక ఎంబిబిఎస్ డాక్టర్ను నియమించి ప్రభుత్వం చేతులు దులుపుకుందని విమర్శించారు. చర్ల మండల కేంద్రానికి ఐదు నెలల క్రితం వచ్చిన ఐదు డయాలసిస్ యంత్రాలను ఇప్పటివరకు వినియోగంలోకి తీసుకురాలేదని కిడ్నీ ఇన్ఫెక్షన్ సమస్యతో బాధపడుతున్న అనేకమంది భద్రాచలం, ఖమ్మం వంటి సుదూర ప్రాంతాలకు వెళ్లి డయాలసిస్ చేయించుకుంటున్నారని వేలాది రూపాయలు ఖర్చవుతున్నాయని సిపిఎం పేర్కొన్నది. వచ్చిన డయాలసిస్ యంత్రాలను అందుకు అవసరమైన సిబ్బందిని నియమించకుండా పక్కన పడేసారని ఇది సరైన చర్య కాదని తక్షణమే సిబ్బందిని నియమించి డయాలసిస్ కేంద్రాన్ని వినియోగంలోకి తేవాలని సిపిఎం డిమాండ్ చేసింది.డైలసిస్ యంత్రాల్లో రెండింటిని మంత్రి శ్రీధర్ బాబు నియోజకవర్గానికి అక్రమంగా తరలించుకుపోయారని ఈ రకమైన చర్య ఏజెన్సీ ప్రాంత ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వ వివక్షతకు నిదర్శనంగా ఉందని సిపిఎం పేర్కొన్నది. నియోజకవర్గ కేంద్రం నుండి మొదలుకొని మండల కేంద్రాల్లో ఉండే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వరకు అన్నింటిని ఆధునికరించాలని అవసరమైన సిబ్బందిని, డాక్టర్లను నియమించాలని ప్రజలకు మెరుగైన నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలని సిపిఎం డిమాండ్ చేసింది. ప్రజల తరపున ఎన్నికైన ప్రజాప్రతినిధులు సైతం ప్రజల సమస్యలను గాలికి వదిలి వారి స్వార్థ ప్రయోజనాల కోసం ఆలోచనలు చేస్తున్నారని సిపిఎం విమర్శించింది. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం నిబద్ధతతో పోరాటం చేస్తుందని పేర్కొన్నారు .ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం చేస్తున్న పోరాటాలను ప్రజలు బలపరచాలని విజ్ఞప్తి చేశారు. అవకాశవాదంతో పార్టీలు ఫిరాయిస్తూ ప్రజా సమస్యలను పక్కన పెడుతున్న నాయకులను, ప్రజాప్రతిని ప్రజలు నిలదీయాలని సిపిఎం విజ్ఞప్తి చేస్తుంది. సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె. బ్రహ్మాచారి, మండల కార్యదర్శి మచ్చారామారావు, సభ్యులు పొడుపుగంటి సమ్మక్క, బందుల చంటి, దొడ్డి హరినాగవర్మ, పామరు బాలాజీ ,శాఖ కార్యదర్శులు వరలక్ష్మి, మల్లూరు, నరసయ్య, శ్యామల చంద్రం, ముత్తయ్య ,షారోని, మాజీ ఎంపీటీసీ సోంది నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ఏచూరి మరణం వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమానికి తీరని లోటు : సీపీఎం

భద్రాచలం, సెప్టెంబర్ 12 (వాయిస్ టు డే ) సిపిఎం పార్టీ అఖిలభారత ప్రధాన కార్యదర్శి, మాజీ సిఎం రాజ్యసభ సభ్యులు కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం ప్రజా ఉద్యమాలకు తీరనిలోటని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వరరావు అన్నారు. సీతారాం ఏచూరి సంతాప సభ సిపిఎం కార్యాలయంలో జరిగింది. ఈ సభకు పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షత వహించారు. ఈ సభలో మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సిపిఎం పార్టీ అఖిలభారత ప్రధాన కార్యదర్శిగా శ్రీ ఏచూరి పని చేశారని, రాజ్యసభ సభ్యులుగా సిపిఎం పార్టీ పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా ఎంతో క్రియాశీలక పాత్ర పోషించారనిచెప్పారు. రాజ్యసభలో ఆయన ప్రసంగాలను ప్రధాన మంత్రులు మంత్రులు సైతం ఆసక్తిగా వినేవారని మచ్చ గుర్తు చేశారు. ఎమర్జెన్సీ రోజుల్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు. జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీలో ఎస్ఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని, అధ్యక్షుడిగా విద్యార్థి సంఘ ఎన్నికల్లో గెలుపొందారని చెప్పారు. ఆ తర్వాత కాలంలో సిపిఐఎం పార్టీలో అంచలంచలుగా ఎదుగుతూ పార్టీ అఖిల భారత కార్యదర్శిగా ఎన్నికయ్యారని గుర్తు చేశారు. పార్టీ రాష్ట్ర కమిటీ పక్షాన ఆయన మృతికి విప్లవ జోహార్లు అర్పించారు. ఇంకా ఈ సంతాప సభలో సిపిఎం నాయకులు ఎం బాల నర్సారెడ్డి ప్రసంగించారు. తొలుత సీతారాం ఏచూరి చిత్రపటానికి మచ్చ వెంకటేశ్వర్లు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సంతాప సభలో బీబీసీ తిలక్, ఎన్ లీలావతి, పి సంతోష్ కుమార్, ఎన్ నాగరాజు, డి లక్ష్మి, జీవనజ్యోతి, ఎస్ భూపేందర్, కుంజ శీను , ఏ రత్నం, కోరాడ శ్రీనివాస్, జి లక్ష్మీకాంత్,ఎస్ అజయ్ కుమార్, డి రామకృష్ణ, డి సతీష్ కుమార్, శ్రీనివాస్, పోషాలు, ఆది, పాల్గొన్నారు.

## ఐలమ్మకు గౌరవం దక్కడం అభినందనీయం

### రజక సంఘం ఉప అధ్యక్షులు ఆంజనేయులు



వాయిస్ టుడే సెప్టెంబర్ 12( సిద్దిపేట జిల్లా ప్రతినిధి) జగదేవ పూర్ కోఠిలోని మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం శుభ సూచికమని... ఐలమ్మకు గౌరవం దక్కడం అభినందనీయమని రజక సంఘం మండల ఉప అధ్యక్షులు రాచకొండ ఆంజనేయులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మండల కేంద్రము లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల రజక సంఘం ఉప అధ్యక్షులు రాచకొండ ఆంజనేయులు మాట్లాడుతూ తెలంగాణ గడ్డపై భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక..... మన తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ అని సూచించారు. చాకలి ఐలమ్మ మనుమరాలు శ్వేతను మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని.. ఐలమ్మ కుటుంబ సభ్యులను ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం భావించడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఇలాంటి వీర వనితను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించడం అభినందనీయమని హర్షం వ్యక్తం చేశారు. అదే విధంగా షాద్ నగర్ ఎమ్మెల్యే శంకరన్న ప్రభుత్వ పన్నుల విభాగపు చైర్మన్ గా నియమించడం సంతోషకరమైన విషయం అన్నారు. ఈ నెల 26వ తేదీన హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో జరిగే ఐలమ్మ జయంతి ఉత్సవాలకు ప్రజలు మేధావులు, కళాకారులు రజక సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



శంకర్ పల్లి పట్టణ కేంద్రంలో పలు గణపతి ఉత్సవాలలో విగ్రహాల వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమలలో పాల్గొన్న లిస్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య.

– చేవెళ్ల, (వాయిస్ టుడే)

## అర్జీల పరిష్కారానికి ప్రాధాన్యత

### జిల్లా కలెక్టర్ ప్రశాంతి

### తాళ్లపూడి తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్




తాళ్లపూడి, సెప్టెంబర్ 12(వాయిస్ టుడే) ప్రజా సమస్యల, అర్జీల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ఆదేశించారు. గురువారంసాయంత్రం తాళ్లపూడి మండలం తహసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి కార్యాలయ రికార్డులను పరిశీలించారు.. కార్యాలయ పరిధిలో మ్యూటేషన్ కు చెందిన రెండు దరఖాస్తులు పెండింగుకు సంబంధించిన వివరాలు పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకా లను అనుసరించి సకాలంలో పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న పి జి ఆర్ ఎస్ – మీకోసం ద్వారా వస్తున్న అర్జీల పరిష్కార స్థాయి పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలు పరిష్కారం కోసం ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. స్వచ్ఛతా హి సేవా – 2024 కార్యక్రమం లో భాగంగా సెప్టెంబరు 17 నుంచి అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజు వరకూ మూడు కీలక అంశాలతో ప్రజల్లోకి తీసుకుని వెళ్ళే క్రమంలో మండల స్థాయి అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించి షెడ్యూల్ ప్రకటించడం జరుగుతుందని, అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగుల వివరాలు తెలుసుకున్నారు.తహసిల్దార్ బి. రవీంద్రనాథ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఏరియా వర్క్ షాపు టీబీజీకేఎస్ కమిటీ ఎన్నిక

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 12 2024: (వాయిస్ టుడే) : తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఏరియా వర్క్ షాపు కమిటీని ఎన్నుకున్నట్లు టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ మల్ రాజ్ శ్రీనివాసరావు తెలిపారు. ఫిట్ కార్యదర్శిగా గాజువేని శ్రీనివాస్, అసిస్టెంట్ ఫిట్ కార్యదర్శిగా శేపూరి సురేష్, కమిటీ సభ్యులుగా వైకుంఠం, కనకయ్య, రాములు ట్రెజరర్ గా సూరం వెంకటేశ్వర్లు ను ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి కమిటీ సభ్యులను ఏరియా వర్క్ షాపు డివైజియం పరిచయం చేయడం జరిగింది. ఈ పరిచయ కార్యక్రమంలో టీబీజీకేఎస్ సెంట్రల్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ మంగీలాల్, ఏరియా కమిటీ నాయకులు రాజేశం, చంద్రయ్య సలహాదారు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛతా హి సేవా - 2024

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ల కు దిశా నిర్దేశనం..

### క్షేత్ర స్థాయిలో అవగాహన, అమలు కార్యక్రమాలు: కలెక్టర్ పి ప్రశాంతి



రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి) స్వభావ స్వచ్ఛత -సంస్కార స్వచ్ఛత సాధన కోసం స్వచ్ఛతా హి సేవా - 2024 కార్యక్రమం లో భాగంగా సెప్టెంబరు 17 నుంచి అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజు వరకూ మూడు కీలక అంశాలతో ప్రజల్లోకి తీసుకుని వెళు తున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. గురువారం స్థానిక కలెక్టరు విడిది కార్యాలయంలో "స్వచ్ఛతా హి సేవా - 2024" గోడ ప్రతులను ఆమె ఆవిష్కరించారు. అంతకు ముందు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిరబ్ కుమార్ ప్రసాద్ "స్వచ్ఛతా హి సేవా " కార్యక్రమం అమలుపై దిశా నిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి జిల్లా అధికారులతో మాట్లాడుతూ, సెప్టెంబరు 17 నుంచి అక్టోబర్ 2 వ తేదీ వరకు క్షేత్ర స్థాయిలో అమలుచేసే కార్యక్రమాలపై నిర్దుష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుని, అమలు చేయాలని ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో మునిసిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో ను, గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ ఆధ్వర్యంలో కార్యక్రమాలను చేపట్టాల్సి ఉందన్నారు. ఇందు కోసం ప్రభుత్వం నిర్దేశించిన మూడు అంశాలతో కూడిన విధానాన్ని అనుసరించాలన్నారు. మొదటిగా పరిశుభ్రత లక్ష్య యూనిట్లు - శ్రమదాన్ కార్యకలాపాలు లక్ష్యలని నిర్దేశించుకుని కాలపరిమితి తో కూడిన మార్పు మరియు సాధారణ శుభ్రత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రెండవ అంశంగా ప్రజల భాగస్వామ్యం, అవగాహన, సహేతుకమైన దిశగా అడుగులు వేయడం ద్వారా కార్యక్రమాలు రూపొందించాలన్నారు. మూడోవ అంశంగా ముందస్తు ఆరోగ్య తనిఖీ మరియు సామాజిక భద్రత కల్పించే ఉద్దేశంతో కార్యక్రమాలను రూపొందించడం జరిగిందన్నారు.

పరిశుభ్రత లక్ష్య సాధనకు బహిరంగ ప్రదేశాలు, కార్యాలయాలు, సంస్థాగత భవనాలు, వాణిజ్య మరియు మార్కెట్ ప్రాంతాలు, విద్యా సంస్థలు, ప్రజా రవాణా కేంద్రాలు, ప్రధాన రహదారులు అలాగే రహదారులు, రైల్వే స్టేషనులు, రైలు పట్టాలు, అభయారణ్యాలు, జంతు ప్రదర్శనశాలలు, రక్షిత ప్రాంతాలు, ట్రెక్కింగ్ మరియు క్యాంపింగ్ సైట్లు, నీటి వనరులు (నదులు, సరస్సులు, చెరువులు, కాలువలు మొదలైనవి) , పర్యాటక ప్రదేశాలు, మతపరమైన ఆధ్యాత్మిక ప్రదేశాలు , వారసత్వ సంపద ప్రదేశాలను శుభ్రపరచడం , వాటిని సంరక్షణ చర్యలు చేపట్టవలసి ఉంటుందన్నారు.

స్వచ్ఛత లో ప్రజల భాగస్వామ్యం, అవగాహన కల్పించడం కోసం స్వచ్ఛతా ప్రతిజ్ఞలు, కార్యశాలలు ( వర్క్‌షాప్‌లు) , మారథాన్లు , సైక్లోథాన్స్ , మానవ హారం, గ్రామ సభలు, యువతను భాగస్వామ్యం వంటి అంశాలపై ప్రజల్లోకి వెళ్లాలన్నారు. ఆరోగ్య , సామాజిక భద్రత కల్పించడం కోసం సింగిల్ విండో విధానం లో క్యాంపులు - ఆరోగ్య తనిఖీ ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం తో సామాజిక రక్షణకు ప్రాప్యతను మెరుగుపరచడానికి సంక్షేమ పథకాలకు అనుసంధానం చేపట్ట వలసి ఉంటుందని కలెక్టర్ ప్రశాంతి పేర్కొన్నారు. హౌసింగ్ ప్రధాన మంత్రి అవాస్ యోజన, ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్, మరుగుదొడ్లు, విద్యుత్, అమృత్ జల్ జీవన్ మిషన్, స్వచ్ఛ భారత్ మిషన్ , పీఎం సౌభాగ్య , ప్రధానమంత్రి జన్ ధన్ యోజన , బ్యాంకింగ్ ద్వారా ఋణ సౌకర్యం, ఉజ్వల్ ద్వారా ఎల్ పి జి కనెక్షన్ , ఆరోగ్య బీమా కుటుంబ భద్రత, ఆయుష్ మాన్ భారత్ రోగ నిరోధకత కోసం ఆరోగ్య పరిరక్షణ తదితర కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల అమలు చేస్తున్న పథకాలతో కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. సమావేశంలో రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ కేతన్ గార్గ్, జిల్లా పంచాయతీ అధికారి డి రాంబాబు, సిపివో ఎల్. అప్పాలకొండ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ డీ. బాల శంకర రావు, డి ఎం హెచ్ ఓ కే. వేంకటేశ్వర రావు, డి ఆర్ డి ఏ-పి డి ఎన్ వివి ఎస్ మూర్తి, ఐసిడీఏస్ పిడి కే. విజయ కుమారి, డిఎల్ డివోలు పీ. వీణా దేవి, వి. శాంత మణి తదితరులు పాల్గొన్నారు.




## వ్యక్తి అరెస్ట్..

పోలవరం, సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే) పోలవరంపోలీస్ స్టేషన్ పరిధిలోని గూటాల గ్రామంలో గత ఏడాది డిసెంబర్లో జరిగిన దొంగతనానికి సంబంధించి దొంగ నుంచి బంగారం కొనుగోలు చేసిన ఒక వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. కేసు ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఆధ్వర్యంలో పోలవరం డి.ఎస్. పీ ఎం. వేంకటేశ్వర రావు పర్యవేక్షించారు. పోలవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ కేసు దర్యాప్తు చేశారు. వివరాల్లోకి వెళ్తే గత సంవత్సరం డిసెంబర్ నెలలో గూటాల గ్రామంలో ఒక ఇంట్లో దొంగతనం చేసిన దుర్గారావు అనే వ్యక్తిని పోలీసులు ఇంతకుముందే అరెస్టు చేశారు. ఈ కేసులో దొంగిలించిన బంగారపు వస్తువులను రెండు ప్రైవేటు సంస్థలలో తాకట్టు పెట్టగా వాటిని రికవరీ చేసి, మిగిలిన బంగారం తాకట్టు నుండి విడిపించి కొనుగోలు చేసే భీమవరంలోని ఒక ప్రయివేటు లిమిటెడ్ సంస్థకు అమ్మివేసి నట్టు దర్యాప్తులో పోలీసులు నిర్ధారించుకున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణలో కేసును మరింత లోతుగా దర్యాప్తు చేయగా భీమవరం లోని ప్రైవేట్ సంస్థ బ్రాంచ్ మేనేజర్ గా ఉన్న ప్రేమ్ కుమార్, దొంగిలించ బడిన బంగార్నాన్ని ఎటువంటి ప్రమాణాలు పాటించకుండా కొనుగోలు చేస్తున్నట్లు బయటపడగా అతనిని అరెస్టు చేసి పోలీసు కోర్టులో హాజరు పరిచారు. జంగారెడ్డిగూడెం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ నిందితునికి ఈనెల 26 వరకు రిమాండ్ విధించారు. ఇప్పటికే ఇతనికి సహకరించిన ఆ సంస్థ లో పనిచేసే వెంకటేష్ అనే వ్యక్తిని అరెస్టు చేశారు. కేసు దర్యాప్తులో పోలవరం ఎస్.ఐ. పవన్ కుమార్ మరియు సిబ్బంది హెచ్.సి.లు శ్రీనివాస్, రాజు, కానిస్టేబుల్స్ జే.బాబీ, కే. కోటేశ్వరరావు, బి. బాలాజీరావు, మురళీ కృష్ణ లు పాల్గొన్నారు.

## ఇది పిరికిపందల చర్య మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు

భద్రాచలం, సెప్టెంబర్ 12 ( వాయిస్ టు డే ) ఎంఎల్ఏ కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన దాడిని పినపాక మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఒక ప్రకటన లో తీవ్రంగా ఖండించారు. ఇది అప్రజాస్వామ్య మని, ఇది పిరికిపందల చర్య అని ఆయన పేర్కొన్నారు. వరసగా బి ఆర్ ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధుల పై కాంగ్రెస్ కార్యకర్తలు దాడులు చేయడం ఆ పార్టీ దివాలా కోరు తనానికి నిదర్శనం అని అన్నారు. దాడులు చేస్తున్న వారి పైన ఎందుకు చట్టప్రకారం చర్య తీసుకోవడం లేదని రేగా ప్రశ్నించారు. ఇందుకు సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలనీ ఆయన డిమాండ్ చేశారు. పథకం ప్రకారం BRS నాయకులపై దాడిచేయడం సిగ్గుమాలిన పని అని అన్నారు. దీనికి కాంగ్రెస్ నాయకులు సిగ్గుపడాలనీ ఆయన విమర్శించారు. పది సంవత్సరాలు ప్రశాంతంగా ఉన్న తెలంగాణ మళ్లీ కాంగ్రెస్ కుట్రలకు బలవుతుందనీ అన్నారు. శాంతి భద్రతలు కాపాడలేని ప్రజాపాలన ఎందుకనీ ప్రశ్నించారు. ఇది రాష్ట్ర భవిషత్ కు మంచిది కాదని ఆయన అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ చేస్తున్న దాడులన్ని సీఎం రేవంత్ రెడ్డి కనుసన్నల్లోనే జరుగుచున్నాయనీ రేగా కాంతారావు ఆరోపించారు. సీఎం బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఘనంగా వినాయక చవితి వేడుకలు



భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకొని కొత్తగూడెం కూలిలైన్ 23 వ వార్డు నందు వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గణేష్ మండప నిర్వాహకులు కత్తెర రవీందర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి గణేష్ ఉత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ వేడుకలకు కాలనీ వాసులు పాల్గొని వినాయకుడికి పూజలు నిర్వహిస్తారని అన్నారు. వినాయక చవితి వేడుకలను పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరేందర్, ఓం ప్రకాష్, మహేష్, రవిరాజు, భరత్, వంశీ, సర్వేశ్, బన్నీ, మణికంఠ, శివసాయి, శ్రీరామ్, ఆకాష్, రోహిణి, కళ, సరస్వతి, వందన, రాధిక, దుర్గ, కరుణ, గౌతమి, ధన, లీల, శ్రీలత సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగా చేయాలని డిమాండ్

### ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ డిమాండ్




మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 12 2024 (వాయిస్ టుడే) : బెల్లంపల్లి పట్టణంలో ఏర్పాటుచేసిన అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య ఏ ఐ ఎఫ్ డి ఎస్ బెల్లంపల్లి నియోజకవర్గ సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ ఇటీవల ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అధ్యక్షతన విద్యారంగ సంస్కరణలపై జరిగిన మంత్రివర్గ ఉప సంఘం సమావేశంలో 9 పాలిటెక్నిక్ కళాశాలలను ఇంజనీరింగ్ కళాశాలలుగా అప్ గ్రేడ్ చేసి వేగవంతంగా పనులు ప్రారంభించాలని ఆదేశించడం జరిగింది. అందులో ఆదివాసిల అడవుల జిల్లా, బడుగు బలహీన వర్గాల బహుజనల జిల్లా, రెక్కడితేనే డొక్కాడనీ నిరుపేదల జిల్లా, వెయ్యి ఉర్ల మర్రిని ముద్దాడిన జిల్లా, అభివృద్ధికి నోచుకోని జిల్లా, దశాబ్దాలుగా వెనుకకు నెట్టేసిన జిల్లా, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని బెల్లంపల్లి, ఆదిలాబాద్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను ఇంజనీరింగ్ కళాశాలలుగా అప్ గ్రేడ్ చేయకపోవడం, వీటి ఊసే ఎత్తకపోవడం చూస్తూ ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ జిల్లాపై ఎంతటి వివక్ష ఉందో అర్థమవుతుందని తెలిపారు. ఆర్థికంగా, అభివృద్ధి పరంగా అభివృద్ధి చెందిన జిల్లాలోని పాలిటెక్నిక్ కళాశాలలను ఇంజనీరింగ్ కళాశాలలుగా అప్ గ్రేడ్ చేస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక, కర్షక, ఆదివాసి, గిరిజనుల నివాస క్షేత్రమైన ఆదిలాబాద్, బెల్లంపల్లిలోని పాలిటెక్నిక్ కళాశాలనూ అప్ గ్రేడ్ చేయకపోవడం. ఈ జిల్లా ప్రజలపై ప్రభుత్వం చూపిస్తున్న సవితి తల్లి ప్రేమకు నిదర్శనమని తెలిపారు. ఎన్నికల ముందు ఇంద్రవెల్లి సభ సాక్షిగా ఇప్పుడు గెలిచిన సీఎం రేవంత్ రెడ్డి, ఆదివాసి గిరిజనుల ఆడబిడ్డ మంత్రి, విద్యా రంగ సంస్కరణల ఉప సంఘం సమీక్ష సబ్ కమిటీ సభ్యురాలు సీతక్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపి లు జిల్లాలను అభివృద్ధి పథంలో నడిపిస్తామని చెప్పిన మాటలు నీటి మీద మూటలుగా మారాయని 1980లో ఆదిలాబాద్, 1993లో బెల్లంపల్లిలో పాలిటెక్నిక్ కళాశాలను ప్రారంభించారని ఇక్కడ చదివి వేలాది మంది విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగారని, ఎన్నికలు వచ్చినప్పుడల్లా అప్ గ్రేడ్ చేస్తామని చెప్పడం తప్ప వీరు చేసేది ఏమీ లేదని, ప్రభుత్వం నిబంధనల ప్రకారం అన్ని అర్హతలు ఉన్న బెల్లంపల్లిని జిల్లా కాకుండా చేసారని, ఇక్కడ ప్రారంభించాల్సిన మెడికల్ కాలేజిని మధ్యలోనే ఆపేసారని, ఇంజనీరింగ్ కాలేజీలు, ఇతరాత్ర కాలేజీలు రాకుండా ఇక్కడి ప్రజాప్రతినిధులు అడ్డుకుంటున్నారని, ఇక్కడి ప్రజల చిరకాలపు కోరికను నెరవేర్చకుండా, ప్రజల మనోభావాలతో ఆడుకుంటున్నారని తెలిపారు. దేశానికే వెలుగులు విరజిమ్మించిన బెల్లంపల్లిని అంధకారంలోకి నెట్టివేస్తున్నారని, అభివృద్ధికి నోచుకోకుండా చేస్తున్నారని, ఇక్కడ ప్రజల ఓట్లతో గెలిచి గద్దెనెక్కిన ఎమ్మెల్యే, ఎంపీ, ప్రజా ప్రతినిధులు చోద్యం చూస్తున్నారే తప్ప, చేసింది ఏమీ లేదని, ఇప్పటికైనా వీరు నోరు మెదపాలని, మొద్దు నిద్ర వీడి జిల్లాకు న్యాయం చేయాలని, మంత్రి పదవుల కోసం పావులు కదపటం మానేసి మంత్రివర్గంతో చర్చించి బెల్లంపల్లి, ఆదిలాబాద్ పాలిటెక్నిక్ కళాశాలలను ఇంజనీరింగ్ కళాశాలలుగా అప్ గ్రేడ్ చేయించాలని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య ఏ ఐ ఎఫ్ డి ఎస్ తరఫున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శేఖర్, నరేష్, శ్రావణ్, సతీష్, రమేష్, వెంకటేష్, శివ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ గణనాధుడి నిమజ్జనం

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 12 2024 (వాయిస్ టుడే) : ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కొలువు దిరిన బొజ్జ గణపయ్య 5 నవరాత్రులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశాల మేరకు నిమజ్జన కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, చైర్మన్లు, మాజీ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మండల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## బెల్లంపల్లి 26 వార్డు అశోక్ నగర్‌లో అన్నదాన కార్యక్రమం

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 12 2024 (వాయిస్ టుడే) : బెల్లంపల్లి గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం 26 వార్డు అశోక్ నగర్ లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం దాతల సహాయంతో నిర్వహించామని యూత్ గణేష్ మండపం నిర్వాహకులు తెలియజేశారు. దాతలు దొరిశెట్టి రవీందర్, పద్మ సహకారంతో నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలిపారు.



## నేర నిరూపణలో సిసి కెమెరాలు చాలా కీలకమన్న బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్

### ఒక్క సిసి కెమెరా వందమంది పోలీసులతో సమానం

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 12 2024 (వాయిస్ టుడే) : కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా బెల్లంపల్లి రెండవ పట్టణ పోలీస్ లు సీసీ కెమెరాల ఉపయోగం అవసరం పై అవగాహనా కలిపించగా బెల్లంపల్లి పట్టణంలోని బైక్ షో రూమ్ ల యజమానుల సహకారం తో 06 సిసి కెమెరాలు కాల్ టెక్స్ బ్రిడ్జ్ పై ఏర్పాటు చేయడం జరిగింది. బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్, బైక్ షో రూమ్ ల యజమానులతో కలిసి సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఏసీపి మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటు చేయడానికి సహకరించిన బైక్ షో రూమ్ ల యజమానులకు అభినందనలు తెలిపారు. సీసీ కెమెరాల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని సిసి కెమెరాలు ఉన్న ప్రాంతాలలో ఎలాంటి కేసులు నమోదు కావడం లేదని, ఏ చిన్న సంఘటన జరిగినా సీసీ కెమెరాల ద్వారా వెంటనే తెలుసుకోవచ్చని సీసీ కెమెరాలు మరింత భద్రత కల్పిస్తాయని, సీసీ కెమెరాల ద్వారా ఈ మధ్యకాలంలో చాలా కేసులు చేదించడం జరిగిందని తెలిపారు. కేసుల ట్రయల్ సమయంలో సీసీ కెమెరాలు సాక్ష్యంగా ఉపయోగపడతాయని తెలిపారు. గ్రామంలో రాత్రింబవళ్లు 24 గంటలు ప్రజలకు రక్షణ గా నిలుస్తాయని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని సీసీ కెమెరాలు లేని కాలనీలు సీసీ కెమెరాలు ఏర్పాటు గురించి ముందుకు వచ్చి పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ప్రతి ఒక్కరూ సిసి కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావడం ద్వారా నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమని ఆయన తెలిపారు. సీసీ కెమెరా ల ఏర్పాటు కు కృషి చేసిన సీఐ అఫ్జలుద్దీన్, ఎస్ఐ మహేందర్ లని ఏసీపీ అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.

## సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం

### దేశానికి పెద్ద లోటు

### మురిగిపూడి ట్రస్ట్ అధ్యక్షులు సతీష్ కుమార్..



నెల్లూరు, సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే) నిరంతరం ప్రజా ఉద్యమాల్లో గడిపిన సీతారాం ఏచూరి మరణం దేశానికి పెద్ద లోటు అని మురిగిపూడి ట్రస్ట్ అధ్యక్షులు సతీష్ కుమార్ పేర్కొన్నారు. 1974లో రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన ఆయన మచ్చలేని నేతగా గుర్తింపు పొందారు. రాజ్యసభ సభ్యుని గానూ పెద్దల సభలో ప్రజావాణి వినిపించారు. ఏచూరి జీవితాన్ని ప్రజలకు అంకితం చేసిన గొప్ప ప్రజా నాయకుడు. సీతారాం ఏచూరి అని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు మురిగి పూడి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు సతీష్ కుమార్ అన్నారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
శుక్రవారం, 13 సెప్టెంబరు 2024




## దేశం గొప్ప సెక్యులర్ రాజకీయ వేత్తను కోల్పోయింది

### వామపక్ష ఉద్యమానికి తీరని లోటు

### ఏచూరి కి సిపిఎం హనుమకొండ జిల్లా కమిటీ నివాళులు

వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: ఎయిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వస విడిచిన సిపిఎం జాతీయ ప్రధానకార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం భారత దేశరాజకీయాలకు మరియు కమ్యూనిస్ట్ ఉద్యమానికి తీరని లోటు అని సిపిఎం జిల్లా కార్యదర్శి బోట్ల చక్రపాణి అన్నారు. సోమవారం సీతారాం ఏచూరి మరణవార్తా విని పార్టీశ్రేణులు తీవ్ర దిగ్భ్రాంతి కి లోనైనారు. పార్టీ జిల్లా కార్యాలయంతో పాటు వివిధ ఏరియాలలో ఉన్నటువంటి పార్టీ జెండాలను అవనతనం చేశారు. అనంతరం ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పింహెచారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి బోట్ల చక్రపాణి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి రాజకీయాలకు ఆకర్షితుడై జేఎన్టీయూ లో అర్థశాస్త్రం లో గోల్డ్ మెడల్ సాధించి పీహెచ్‌డీ ని చేస్తున్న కాలంలో ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా పోరాడి చదువుకు స్వస్తి పలికి కమ్యూనిస్ట్ ఉద్యమంలో నటి నుండి నేటి వరకు అనేక స్థాయిలలో పని చేసి జాతీయ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారని చక్రపాణి అన్నారు. రాజ్యసభ లో 12 సంవత్సరాల పాటు ఉండి ఉత్తమ పార్లమెంటేరియన్ గా దేశానికి సేవలందించిన గొప్ప నాయకుడు ఏచూరి అని చక్రపాణి కొనియాడారు. నేపాల్ లో మావోయిస్టులతో చర్చలు జరిపి ప్రచండ నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడడానికి కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు.

ఈ మధ్య కాలంలో హనుమకొండ, వరంగల్ జిల్లాలో జరిగిన భూపోరాటాలకు, రాష్ట్ర కమిటీ సమావేశాల సందర్భంగా రాష్ట్ర పార్టీ నిర్వహించిన జనచైతన్య యాత్ర ప్రారంభానికి, కాకతీయ యూనివర్సిటీ లో నిర్వహించిన సెమినార్ కి సీతారాం హాజరైనారని తెలిపారు. ఇక్కడ జరిగే ఉద్యమాలకు ఏచూరి తోడ్పాటును అందించారని.. ఆయన ఆశయ సాధన కోసం ఉద్యమించాలని పార్టీ శ్రేణులకు చక్రపాణి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సారంపెల్లి వాసుదేవరెడ్డి, ఎం.చుక్కయ్య, జిల్లా కమిటీ సభ్యులు రాగుల రమేష్, గొడుగు వెంకట్, కాడబోయిన లింగయ్య, జిల్లా నాయకులు వాంకుడోతు వీరన్న, మంద సంపత్, టి.సీతారాం, కుక్కమూడి రవీందర్, కే.కుమారస్వామి, వల్లెపు రాజు, కారు ఉపేందర్, మంద మల్లేశం, స్టాలిన్, ఎం.రమాదేవి, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన తహశీల్దార్ సునిత ఎల్జిబెత్ కు ఘన సన్మానం

ముదిగొండ మండలం సెప్టెంబర్ 12 వాయిస్ టుడే : మండల నూతన తహశీల్దార్ సునీత ఎల్జిబెత్ ను గురువారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ముదిగొండ తహసిల్దార్ కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందించారు. శాలువ తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండలం లోని ఉన్న పలు సమస్యలను , పండ్రేగుపల్లి గ్రామంలో భారీ వర్షాలు వరదల వలన, ఆస్తి, పంట నష్టాల బాధితులను ఆదుకోవాలని బిఆర్ఎస్ నాయకులు తహసీల్దార్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. పండ్రేగుపల్లి గ్రామంలో డబల్ బెడ్ రూమ్ తదితర ప్రాంతాలలో ఇళ్లలోకి నీరు చేరి కొన్ని ఇండ్లు కొట్టుకుపోయాయని, ఇండ్లలో విలువైన సామాన్లు, బట్టలు పశువులు, మేకలు, కోళ్లు, సైతం కొట్టుకొని పోయి చనిపోయి తీవ్ర నష్టం వాటిల్లిందని. బాధితులను వెంటనే సమగ్ర సర్వేలు నిర్వహించి ఆదుకోవాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో పండ్రేగుపల్లి మాజీ సర్పంచ్ ఒబినబోయిన అమరయ్య, నేలకొండపల్లి మార్కెట్ డైరెక్టర్ పాము సిల్వరాజ్, ఖానాపురం మాజీ సర్పంచ్ గోవిందు, రామనాథం, ఇబ్రహీం, బిఆర్ఎస్ నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుడు మృతి

కామేపల్లి: తాళ్ల గూడెనికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మద్దినేని అనంతరామయ్య అనారోగ్య కారణంతో మృతి చెందారు. పార్థివ దేహం పై పూలమాలు వేసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరావు ,టిపిసిసి జనరల్ సెక్రెటరీ శ్రీరామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గాప్రసాద్ ఖమ్మం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్ లు నివాళులర్పించారు. మండల కాంగ్రెస్ కమిటీ ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ఆధ్యాత్మికతతోనే అడుగులు వేయండి

చర్ల: భవిష్యత్తులో జరగబోయే విపత్కర పరిస్థితితులను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతతో సమిష్టిగా అడుగులు వేయాలని భద్రాచల రామాలయం ఉప ప్రధాన అర్చకులు కోటి రామ స్వరూప్ భక్తులకు ఉద్బోధించారు. చర్ల లోని గణేష్ నగర్ లో గణపతి మండపాన్ని ఆయన సందర్శించి భక్తులకు మంగళ శాసనాలు చేశారు. ఏటా జరిగే నవరాత్రి ఉత్సవాలకు శాశ్వత పందిరి నిర్మాణానికి ముందుకొచ్చిన గాయత్రిని అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా భక్తులు ఆయనను మేళతాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. మన హిందూ సంప్రదాయాలను రక్షించుకునేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆంజనేయ స్వామి ఆలయంలోనూ భక్తులకు మంగళ శాసనాలు ఇచ్చారు. త్వరలోనే చర్ల లో శ్రీ రాముని కళ్యాణం నిర్వహించే ఆలోచన చేస్తున్నామని రామ స్వరూప్ ప్రకటించారు.ఆలయంలో ప్రసాద వితరణ జరిగింది.వికాస తరంగిణి అధ్యక్షులు గుంజి పురుషోత్తం,మచ్చ వీర్రాజు,స్థానిక ప్రముఖులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలి

**నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి, కార్మిక చట్టాలు అమలు చేయాలి..**

**ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, కాంట్రాక్ట్స్, ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి..**

**అంగన్వాడి, ఆశ, మిగి డే మీల్ తదితర స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి..**

**సెప్టెంబర్, అక్టోబర్ మాసాలలో పై డిమాండ్ల పరిష్కారానికి ప్రచార ఆందోళన చేపట్టాలి..**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఐ ఎఫ్ టి యు జిల్లా జనరల్ బాడీలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జే వెంకటేశ్వర్లు పిలుపు..**



రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి) కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలక పై పోరాడాలని ఐఎఫ్టియు జాతీయ కమిటీ పిలుపునిచ్చింది. రాజమహేంద్రవరంలో టింబర్ మర్చంట్ హాల్లో ఐఎఫ్టియు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఐఎఫ్టియు జిల్లా నాయకులు శివ అధ్యక్షత వహించగా, రాష్ట్ర ఉపాధ్యక్షులు జే వెంకటేశ్వర్లు, జిల్లా సహాయ కార్యదర్శి డి శ్రీనివాస్, జిల్లా నాయకులు నందమూరి దుర్గారావు, కళింగపట్నం అప్పారావు, జి వీరభద్రం, ప్రసాద్, రత్తయ్య తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని ఐఎఫ్టియు జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపును అమలు చేయాలని పేర్కొన్నారు. కార్మిక హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, విశాఖ ఉక్కు పరిశ్రమ ను ప్రైవేట్ పరం చేసే ఆలోచన ఉపసంహరించుకోవాలని, రైతాంగ ఉద్యమానికి మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని, పోలీసులకు అపరిమిత అధికారాలు ఇస్తూ, ప్రజా స్వామిక ఉద్యమాలను అణిచివేసే కొత్తగా తీసుకువచ్చిన బిఎన్ఎస్, బిఎన్ఎస్ఎస్, బిఎస్ఏ చట్టాలను రద్దు చేయాలని, కార్మికులకు ఉద్యోగ భద్రత, ఉపాధి భద్రత కల్పించాలని, ప్రతి కార్మికునికి నెలకు 26 వేల రూపాయలు జీతం చెల్లించాలని, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, అంగన్వాడి, ఆశ, మిగి డే మిల్స్ తదితర స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో ఎల్పిజి గ్యాస్ కంపెనీలలో కార్మిక చట్టాలు అమలు కావడం లేదని, కార్మికులు శ్రమ దోపిడీకి, వేతన దోపిడీకి గురవుతున్నారని, కనీసం వారికి అపాయింట్మెంట్ ఆర్డర్స్, గుర్తింపు కార్డులు, యూనిఫామ్ ఇవ్వడంలేదని, కార్మికులు యూనియన్ పెట్టుకుంటే ఉద్యోగం నుండి తొలగిస్తున్నారని, అటువంటి యాజమాన్యాలపై లేబర్ అధికారులు, ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్యాస్ కంపెనీలో కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ, బోనస్, గ్రాడ్యుటి అమలు చేయాలని, పండగ సెలవులు, జాతీయ సెలవులు, వారంతపు సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ నుండి అక్టోబర్ నెలాఖరు వరకు పై డిమాండ్ల సాధన కోసం ప్రచార ఆందోళన చేపట్టాలని ఐఎఫ్టియు జాతీయ కమిటీ పిలుపునిచ్చిందని, ఆ పిలుపుని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



## ముంపు ప్రాంతాల్లో పర్యటించిన కేంద్ర పరిశీలన బృందం

ఖమ్మం కార్పొరేషన్ : ఇటీవలి భారీ వర్షాలు, వరదల కారణంగా జరిగిన నష్టాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించేందుకు కేంద్ర బృందం రెండో రోజు ఖమ్మం జిల్లాలో పర్యటించింది. జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ అడ్వైజర్ కల్నల్ కేపీసింగ్ నేతృత్వంలోని కేంద్ర బృందం ముగ్గురు చొప్పున రెండు బృందాలుగా జిల్లాలో పర్యటించింది. మొదటి బృందం ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి రాజీవ్ గృహకల్ప, ఖమ్మం నగరంలోని కాల్వఒడ్డు బొక్కలగడ్డ, ప్రకాష్ నగర్ మున్నేరు బ్రిడ్జి, మోతీనగర్ ప్రాంతాల్లో పర్యటించింది. రెండో బృందం ఖమ్మం రూరల్ మండలం దానవాయిగూడెం, తల్లంపాడు-తెల్దారుపల్లి, తనగంపాడు, నగరంలోని ప్రకాష్ నగర్ లలో పర్యటించింది. భారీ వర్షాలు, వరదల కారణంగా జరిగిన నష్టాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించింది. ముంపు ప్రాంతాల్లో మున్నేరు ఉద్ధృతి , ఆస్తి, పంట నష్ట వివరాలను చిత్ర ప్రదర్శన ద్వారా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కేంద్ర బృందానికి వివరించారు. దీనికి సంబంధించిన వివరాలతో కూడిన నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు అధికారులు తెలిపారు. వారి వెంట ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ అభిలేష్ అగస్త్య, శిక్షణ సహాయ కలెక్టర్ మ్రిణాల్ శ్రేష్ఠ, ఆర్డీవోలు జి. గణేష్, రాజేందర్, వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

## 35 ఏళ్ల తర్వాత ఉప్పొంగిన పాలేరు



ఎగువ నుంచి గరిష్ఠంగా 87 వేల క్యూసెక్కుల నీరు వస్తుందనే అంచనాతో పాలేరు జలాశయాన్ని నిర్మించారు. అధికారుల అంచనాలు మించి 1989, 2024లో మాత్రమే వరద పోటెత్తింది. అయినా పాలేరు జలాశయం కట్ట తట్టుకుని

నిలిచిందంటే ఆనాటి నిర్మాణ నైపుణ్యం, నాణ్యతను కొనియాడక తప్పదు.

1989 జులై 25న పాలేరు జలాశయానికి వరద పోటెత్తింది. ఎగువ నుంచి జలాశయంలోకి 98 వేల క్యూసెక్కుల నీరు చేరింది. అంతకుముందెన్నడూ ఈ స్థాయిలో వరద వచ్చినట్లు నీటిపారుదలశాఖ దస్త్రాల్లో నమోదు కాలేదు. 2024 ఆగస్టు 31న పాలేరు జలాశయానికి అనూహ్యంగా వరద నీరు చేరింది. 2 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చిందని అధికారుల అంచనా. సుమారు 35 ఏళ్ల తర్వాత పాలేరు జలాశయానికి ఎగువ నుంచి వరద ముంచెత్తింది. జలాశయం దిగువ ప్రాంతాల ప్రజలు భయం గుప్పిట్లో గడిపారు.

### వాగు ప్రవాహం సాగేదిలా..

జనగామ జిల్లా కొడకండ్ల దగ్గర బయ్యన్నవాగుపై పెద్ద చెరువు నిర్మించారు. దాన్ని ఎస్ఆర్ఎస్పీ కాల్వ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా మార్చారు. ఈ రిజర్వాయర్ అలుగు నుంచి ప్రవహించే నీటినే పాలేరు వాగు అంటారు. పాలేరు వాగు జనగామ, సూర్యాపేట జిల్లాల్లోని పాలకుర్తి, తిరుమలగిరి, మోతె మండలాల నుంచి ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలో ప్రవేశిస్తుంది. సూర్యాపేట మండలం నుంచి వచ్చే మరో వాగు కాకరవాయి దగ్గర పాలేరు వాగులో కలుస్తుంది. ఈ ప్రాంతంలో కూడలి అనే గ్రామంలో శివాలయం నిర్మించారు.

# ప్రజలకు నిరంతరం అండగా నిలుస్తాం

**అభివృద్ధి, సంక్షేమమే మా ధ్యేయం**

**ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి**

**కొత్తగూడెం నియోజకవర్గంలో విస్తృత పర్యటన**

**కాంగ్రెస్ శ్రేణులతో సమావేశాలు, వినాయక మండపాల్లో పూజలు, సింగరేణి వర్క్ షాప్ సందర్శన**



(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే సెప్టెంబర్ 12) కొత్తగూడెం తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అన్ని ప్రాంతాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్షమని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురా%శీ% రెడ్డి అన్నారు. గురువారం ఆయన కొత్తగూడెం నియోజకవర్గంలో విస్తృత%శీ%గా పర్యటించారు. తొలుత సుజాతనగర్ పరిధిలోని సింగ భూపాలెం చెరువుకట్టను పరిశీలించారు. ఇటీవలి భారీ వర్షాలకు కట్ట కుంగిందని స్థానికులు తెలపగాఎంపీ స్పందిస్తూ ఇరిగేషన్ శాఖ అధికారులతో మాట్లాడారు. సత్వరమే మరమ్మతు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. స్థానిక రైతులు, గ్రామస్తులతో మాట్లాడుతూ అండగా ఉంటానని అభయమిచ్చారు. ఆ తర్వాత దంతెలబోరు పరిధిలో కిన్నెరసాని వరద ప్రభావంతో దెబ్బతిన్న కుటుంబాలను పరామర్శించారు. గంగాదేవి గుప్ప లో వరదలకు గల్లంతయిన జారే సాయికృష్ణ కుటుంబాన్ని ఓదార్చారు. ఆ తర్వాత పాల్వంచ, జగన్నాధపుర%శీ%లలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశాల్లో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని.. సంక్షేమ ఫలాలు అందరికీ అందేలా క్షేత్ర స్థాయిలో పనిచేయాలని సూచించారు.

### వినాయక మండపాల్లో పూజలు

కొత్తగూడెం లోని హనుమాన్ బస్తీ లో వినాయక మండపానికి వెళ్లి ఎంపీ రఘురాం రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఇంకా పాల్వంచలోని గాంధీబొమ్మ సెంటర్, జెడ్పీ ఎస్ ఎస్ పాఠశాల ప్రాంతం, కాంట్రాక్టర్స్ కాలనీల్లో విఘ్నేశ్వరుడికి పూజలు చేశారు. ప్రజలంతా బాగుండాలని మొక్కుకున్నారు.

### సింగరేణి కార్మికులతో చెమ్మాస్ చేతబట్టి

కొత్తగూడెంలోని సింగరేణి ఏరియా వర్క్ షాప్ ను ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా బొగ్గు తవ్వకమప్పుడు కార్మికుల మాదిరిగా హెడ్ ల్యాంప్ టోపీని ధరించి, చమ్మాస్ చేతబట్టి వారితో మాట్లాడారు. ప్రభుత్వ పరంగా అన్ని రకాలుగా అండగా ఉంటామని ప్రకటించారు.

### డాక్టర్ విజయేందర్ రావుకు నివాళి

కొత్తగూడెం లో ప్రముఖ ఆర్థో వైద్యులు విజయేందర్ రావు మృతి చెందగా ఎంపీ రఘురాం రెడ్డి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమాల్లోకాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాస రావు, కోనేరు చిన్ని, ఆళ్ళ మురళి, కొప్పుల చంద్రశేఖర్, కొండా వెంకన్న, నాగేంద్ర త్రివేది, డాక్టర్ శంకర్ నాయక్, చీకోటి కార్తీక్, నూకల రంగారావు, తదితరులు పాల్గొన్నారు.